


Vist us @ www.sooryasena.com
RNI.No.: TELTEL/2023/85598

# సూర్యసేన

మా అక్షరం ప్రజల మార్పు కోసం
తెలుగు దిన పత్రిక

Published from: Nalgonda - Hyderabad - Warangal - Khammam - Karimnagar - Mahabubnagar - Vijayawada - Guntur - Kurnool

గురువారం THURSDAY || 01.05.2025 || నల్గొండ NALGONDA || సంపుటి (Volume): 2 సంచిక (Issue) : 255 || పేజీలు (Pages) : 8 వెల (Rs.) : 2/- || ఎడిటర్: పాల్వాయి జానయ్య Editor: Palvai Janaiah

## 10 ఏళ్లు మాదే పవర్...

# మీది ఫాంహౌస్




హైదరాబాద్ ఏప్రిల్, 30 (సూర్యసేన ప్రతినిధి): ప్రతిపక్షపాత్ర పోషించకుండా తమను ప్రశ్నించే అర్హత కెసిఆర్‌కు లేదని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 16 నెలల నుంచి అసెంబ్లీకి రాకుండా 60 లక్షల జీతం తీసుకొని ఫాంహౌజ్‌లోనే కెసిఆర్ ఉంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రభు త్వ బంగ్లా, కారు తీసుకొని ఎందుకు కెసిఆర్ ప్రతిపక్ష పాత్ర పోషించ డం లేదని రేవంత్ ప్రశ్నించారు. ప్రతిపక్ష పాత్ర పోషించకుండా కెసిఆర్ ఫాంహౌజ్ లోనే ఎందుకుంటున్నారని ఆయన అన్నారు. ప్రజలు కష్టా ల్లో ఉన్నట్లయితే కెసిఆర్ ఎందుకు వాళ్ల దగ్గరకు వెళ్లడం లేదని ఆయన ప్రశ్నించారు.బుధవారం రవీంద్రభారతిలో శ్రీమహాత్మా బసవేశ్వర 892 వ జయంతో త్సవ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నా రు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లా డుతూ కెసిఆర్ తన ప్రసంగంలో తన పేరును ఎక్కడా ప్రస్తావించే ధైర్యం చేయలేదన్నారు. తమ ప్రభు త్వం తెచ్చిన ఏ పథకం ఆగిపోయిందో కెసిఆర్ చెప్పాలని రేవంత్ డి మాండ్ చేశారు. పెన్షన్లు ఆగిపోయాయా? రైతుబంధుఆగిపోయిందా? ఫీజు రీయింబర్స్‌మెం ట్స్ నిలిచిపోయిందా? ఈ విషయాలపై కెసిఆర్ చ ర్చకు రావాలని ఆయన సూచించారు. కెసిఆర్ కళ్ల ల్లో మాటల్లో విషం కనిపించిందని ఆయన ఆగ్ర హం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇ స్తే పదేళ్లు అధికారం అనుభవించి ఇప్పుడు విలన్ అంటున్నారని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

2వ పేజీ లో...

## దేశవ్యాప్తంగా కులగణనకు కేంద్రం

# గ్రీన్ సిగ్నల్




న్యూఢిల్లీ ఏప్రిల్, 30 (సూర్యసేన ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా కులగణన చేసేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ కులగణన చేపట్టింది. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా కులగణన చేయాలని కేంద్రాన్ని కొన్ని నెలలుగా డిమాండ్ చేస్తున్నారు. అయితే తొలుత కేంద్రం ఇందుకు సుముఖత చూపకపోవడంతో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఈ సర్వే నిర్వహించాలని రాహుల్ గాంధీ నిర్ణయించారు. దీంతో తెలంగాణలో తొలిసారిగా కులగణన సర్వే జరిగింది. తాజాగా బుధవారం జరిగిన కేబినేట్ సమావేశంలో కులగణన చేయాలని కేంద్రం నిర్ణయించింది. జనాభా లెక్కలతో పాటు కులగణన కూడా చేయనున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు.

## కర్రెగుట్టల్లో...

# త్రివర్ణం రెపరెపలు

హైదరాబాద్ ఏప్రిల్, 30 (సూర్యసేన ప్రతినిధి): ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దులోని మావోయిస్టుల కంచుకోటగా పేరుగాంచిన ములుగు జిల్లాకు సమీపంలో గల కర్రెగుట్టల్లో భద్రతా దళాలు జాతీయ పతాకాన్ని ఎగురవేశాయి. గత తొమ్మిది రోజులుగా కొనసాగుతున్న విస్తృత ఆపరేషన్‌లో భాగంగా బలగాలు తాజాగా ఈ ప్రాంతాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తెచ్చుకున్నాయి. బ్లాక్‌హిల్స్‌గా పిలువబడే ఈ కొండల్లో మావోల కోసం బలగాలు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టాయి. ఇప్పటికే చుట్టుపక్కల అన్ని సరిహద్దు ప్రాంతాలను తమ ఆధీనంలోకి తెచ్చుకున్న దళాలు, తాజాగా కర్రెగుట్టలపై జాతీయ జెండాను ఎగురవేయడం మావోలకు పెద్ద ఎదురుదెబ్బగా పలువురు భావిస్తున్నారు. భరించలేని 44 డిగ్రీల ఉష్ణోగ్రతలో సైతం ఆపరేషన్‌లో పాల్గొన్న బలగాలు అలసిపోవడంతో, వారి స్థానంలోకి బ్యాకప్ బలగాలను తరలించారు. మావోయిస్టుల జాడను కనిపెట్టేందుకు భద్రతా దళాలు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నాయి. ఉపగ్రహ ఛాయాచిత్రాలతో పాటు డ్రోన్ల సహాయంతో నిరంతరంగా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. మంగళవారం నడిపల్లి, పూజారీ, కాంకేర్ ప్రాంతాల్లో బాంబుల శబ్దాలు వినిపించడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ ఆపరేషన్‌ను స్వయంగా పర్యవేక్షించేందుకు ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబి) చీఫ్ తపన్ దేకా రంగంలోకి దిగారు. ఆయన రాయ్‌పూర్‌లో ఉన్నతాధికారులతో కీలక సమావేశం నిర్వహించి ఆపరేషన్ పురోగతిపై సమీక్షించారు. మొత్తానికి కర్రెగుట్టలపై జాతీయ జెండా ఎగురవేయడం భద్రతా దళాలకు ము ఖ్యమైన విజయంగా అభివర్ణిస్తున్నారు.




# మహబూబాబాద్ ఫస్ట్ వికారాబాద్ లాస్ట్




హైదరాబాద్ ఏప్రిల్, 30 (సూర్యసేన ప్రతినిధి): రాష్ట్రంలో పదవ తరగతి ఫలితాలలో బాలికలు పై చేయి సాధించారు. ఈ ఫలితాలలో మొ త్తం ఉత్తీర్ణత 92.78 శాతం నమోదైంది. బాలికల ఉత్తీర్ణత 94.26 శాతం నమోదు కాగా, బాలుర ఉత్తీర్ణత 91.32 శాతంగా నమోదైంది. బాలికల ఉత్తీర్ణత, బాలుర కంటే 2.94 శాతం అధికంగా నమోదైం ది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పదో తరగతి ఫలితాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఇ.వి.నరసింహారెడ్డి, ఎస్‌ఎస్‌సి బోర్డు డైరెక్టర్ ఎ.కృష్ణారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇ.వి.నరసింహారెడ్డి మాట్లాడుతూ, గత ఏడాది పదో తరగతిలో మొత్తం ఉత్తీర్ణత 91.31 శాతం నమోదు కాగా, ఈసారి 92.78 శాతం ఉత్తీర్ణత నమోదైందని తెలిపారు. తెలంగాణ గురుకుల పాఠశాలలు, బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ మోడల్ స్కూల్స్,ప్రైవేట్, కెజిబివి మెరుగైన ఉత్తీర్ణత నమోదయ్యిందని తెలిపారు. ఈ ఫలితాలలో పలువురు అత్యధికంగా 596 మార్కులు సాధించారు.

2వ పేజీ లో...

# గడ్కరీకి సుప్రీం కోర్టులో ఊరట



న్యూఢిల్లీ ఏప్రిల్, 30 (సూర్యసేన ప్రతినిధి): 2019లో నాగ్‌పూర్ నుంచి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఎన్నికపై వచ్చిన కొన్ని ఆరోపణలను బొంబాయి హైకోర్టు కొట్టివేయడాన్ని సుప్రీం కోర్టు బుధవారం ధ్రువీకరించింది. హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్ 2021 ఫిబ్రవరి 26న జారీ చేసిన ఉత్తర్వును సవాల్ చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థి నానా ఫల్గుణ్‌రావు పటోలె, నాగ్‌పూర్ వోటర్ నఫీస్ ఖాన్ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తులు సూర్యకాంత్, ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం తోసిపుచ్చింది. గడ్కరీ 2024 సార్వత్రిక ఎన్నికల్లో తిరిగి గెలిచారని, హైకోర్టు పేర్కొన్న కారణం సరైనదేనని సర్వోన్నత న్యాయస్థానం తెలిపింది. 'హైకోర్టు ఉత్తర్వు విషయంలో జోక్యానికి మాకు ఏ కారణమూ కనిపించడం లేదు' అని బెంచ్ స్పష్టం చేసింది. ఎన్నికల పిటిషన్లను కొట్టివేయడానికి హైకోర్టు తన ఉత్తర్వులో నిరాకరించింది. అయితే, కుటుంబ సభ్యుల ఆదాయం, వారి అధీనంలోని భూమికి సంబంధించి పిటిషన్లలో ప్రస్తావించిన కొన్ని అంశాలను హైకోర్టు కొట్టివేసింది.

# ఎపిలో ఒకేరోజు రెండు విషాదాలు



సింహాద్రి ఏప్రిల్, 30 (సూర్యసేన ప్రతినిధి): ఎపిలోని సింహాద్రి అప్పన్న ఆలయంలో మాటలకందని విషాదం చోటు చేసుకుంది. అప్పన్న సన్నిధిలో చందనో త్సవ సమయంలో బుధవారం తెల్లవారు జామున ఈ ఘటన చోటు చేసుకుంది. రూ.300 టికెట్ క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులపై గోడ కూలడం తో ఏ డుగురు భక్తులు దుర్మరణం చెందా రు. మరో నలుగురు భ క్తులకు తీవ్రగాయాలయ్యాయి. గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలిం చారు. ఇక మృతి చెందిన వారి మృతదేహాల ను విశాఖ జిజిహెచ్‌కు తరలించారు. మంగళవారం కురిసిన భారీ వ ర్షానికి గోడ కూలిపోయినట్లు ప్రాథమికంగా అంచనా వేస్తు న్నారు. సింహగిరి బస్టాండ్ నుం చి పైకి వెళ్లే మార్గంలో ఉన్న కొత్త షాపింగ్ కాం ప్లెక్స్ దగ్గర గోడ కూలింది. గోడ నాసిరకంగా ఉండటం వల్లే కూలిపోయిందని అధికారులు భావిస్తున్నారు. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరిలో సాఫ్ట్‌వేర్ దంపతులు పిళ్లా ఉమామహేశ్వరరావు, శైలజ, ఆమె తల్లి పైలా వెంకటరత్నం, మేనత్త గుజ్జరి మహాలక్ష్మి ఉన్నట్లు నిర్ధారించారు. మృతులు ఉమామహేశ్వరరావు హెచ్.సి.ఎల్. లోనూ, శైలజ ఇన్ఫోసిస్ లో సాఫ్ట్ వేర్ ఇంజి నీర్లుగా పనిచేస్తున్నారు.

2వ పేజీ లో...

# టిజిపిఎస్‌సిపై హైకోర్టు

## ప్రశ్నల వర్షం

హైదరాబాద్ ఏప్రిల్, 30 (సూర్యసేన ప్రతినిధి): రాష్ట్రంలో గ్రూప్-1 పరీక్షల నిర్వహ ణ, మూల్యాంకన ప్రక్రియలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై దాఖలైన పిటిషన్లపై హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనం బుధవారం విచార ణ చేపట్టింది. ఈ సందర్భంగా న్యా యస్థానం, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టిజిపిఎస్‌సి) అనుసరించిన విధానాలపై పలు కీలక ప్రశ్నలు సం ధించింది.



# సన్న, చిన్నకారు రైతులకి ఉచిత న్యాయ సహాయం

- భూ భారతి చట్టం ద్వారా అధికార వికేంద్రీకరణ
- తప్పుల సవరణ కి రెండు అంచేలా అప్పీల్ వ్యవస్థ
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట / మేళ్లచెరువు, ఏప్రిల్ 30 (సూర్య సేన): సన్న, చిన్నకారు, బడుగు బలహీన వర్గాలకి చెందిన రైతులకి ఉచితంగా న్యాయ సహాయం ప్రభుత్వం చేస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. బుధవారం మేళ్లచెర్వు మండల కేంద్రంలో శ్రీ కస్తూరి వెంకటేశ్వర పంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి – 2025 చట్టం పై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలోని లోపాలను గుర్తించి ఎలా పరిష్కారం చేయాలో కమిటీ ద్వారా ప్రజల, మేధావులు, నిపుణులు ద్వారా అభిప్రాయాలు సేకరించి ముసాయిదాను పబ్లిక్ డోమైన్ లో పెట్టి ప్రజల నుండి అభిప్రాయాలు, సూచనలు సేకరించి భూ భారతి చట్టం రూపొంధించి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రియల్ 14 రోజున భూ భారతి చట్టం ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభించి 4 మండలాలో పైలెట్ ప్రాజెక్ట్ చేపట్టడం జరిగిందని, తదుపరి జిల్లాకి ఒక్క మండలం లో అమలు చేసి ఇంకా ఏమైనా సమస్యలు పరిష్కరించలేనివి ఉన్నాయో గుర్తించి భూ భారతి పోర్టల్ లో తగు మార్పులు చేసి తర్వాత జూన్ 2 నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో అమలు చేయటం జరుగుతుందని తెలిపారు. గతంలో గ్రామ స్థాయి లో భూ సమస్యలను పరిష్కరించేందుకు వి ఆర్ ఓ, వి ఆర్ ఎ లు ఉండే వారని ధరణి చట్టం అమలులోనికి వచ్చిన తర్వాత వి ఆర్ ఓ వ్యవస్థ రద్దు కావటం తో రైతులు భూ సమస్యలకి ఎవరికీ చెప్పాలో తెలియక తహసీల్దార్ కార్యాలయం, ఆర్డీఓ కార్యాలయాల చుట్టూ తిరిగితే మా దగ్గర అధికారాలు లేవని కలెక్టర్ దగ్గరికి వెళ్ళాలి అని చెప్పేవారని మారుమూల ప్రాంతం నుండి సూర్యాపేటకి రావాలంటే చాలా ఇబ్బంది పడ్డారని తెలియజేశారు. భూ భారతి చట్టం అమలులోకి రాగానే వెంటనే భూ సమస్యలు పరిష్కరించుకునేందుకు రూల్స్ తయారు చేసారని రెవిన్యూ వ్యవస్థ బలపర్చేందుకు త హసీల్దార్ లకి, ఆర్డీఓ లకి వారి స్థాయి ని బట్టి అధికారాలు ఇవ్వటం జరుగుతుందని, ముఖ్యమైన అధికారాలు మాత్రమే కలెక్టర్ కి ఇస్తు అలాగే ప్రతి గ్రామానికి గ్రామ పాలనాధికారులను నియమించి అధికారాలు వికేంద్రికరణ చేయటం జరుగుతుందని తెలిపారు. ధరణిలో పట్టా అమలులో ఏమైనా తప్పులు దొర్లితే సవరణ కి అవకాశం లేకుండా కోర్ట్ ల ద్వారానే పరిష్కరించాలసి ఉండేదని తెలిపారు. కానీ భూ భారతి ద్వారా తహసీల్దార్ వద్ద పొరపాటు జరిగితే ఆర్డీఓ కి, ఆర్డీఓ వద్ద పొరపాటు జరిగితే కలెక్టర్ కి అప్పీల్ చేయవచ్చు అని తెలిపారు. పాత పాస్ పుస్తకం లో భూమి ఉన్నవారికి, విస్తీర్ణం మొత్తం నమోదు కానీ వారు, సర్వే నెంబర్ లో ఉన్న విస్తీర్ణం కంటే ఎక్కువ నమోదు అయిన భూముల తొలగింపు, కబ్జా లో ఉండి పాత పాస్ పుస్తకం ఉండి ప్రస్తుతం ఆన్ లైన్ లో లేకపోవటం లాంటివి భూ భారతి ద్వారా సమస్యలకి శాశ్వత పరిష్కారం చూపి వారికి భూ హక్కులు కల్పించి పాస్ పుస్తకాలు జారీ చేస్తామని తెలిపారు. సాగు చేస్తూ ఇనాం, సీలింగ్, 13 బి, 38 ఈ, ఓ ఆర్ సి లాంటి పట్టాలున్న వారి పేర్లు రికార్డులు నందు నమోదు చేసి నూతన పాస్ పుస్తకాలు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఒక తెల్ల కాగితం ద్వారా పెద్ద మనుషుల మధ్య కొనుగోలు చేసిన భూముల క్రమబద్ధికరణ చేయుటకి సాదాబైనామా ద్వారా 2020 లో దరఖాస్తులు స్వీకరించారు కానీ ధరణి చట్టం వల్ల అమలు కాలేదు. ఇప్పుడు భూ భారతి ద్వారా సాదాబైనామా ధరఖాస్తులు ఆర్డీఓ క్షేత్ర స్థాయి లో పరిశీలించి న్యాయమైన వాటిని క్రమబద్ధికరించి పట్టాదార్ పాస్ పుస్తకాలు జారీ చేస్తారని, అలాగే గతంలో 13 బి సర్టిపికెట్ పొంది సాగు చేస్తున్న రైతులకి పట్టాదార్ పాస్ బుక్ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా అసైన్మెంట్ కమిటీ లు వేసి రక్షించటం జరుగుతుందని తెలిపారు. ధరణిలో ఒకరి భూమిపై కోర్ట్ కేసు ఉంటే ఆ సర్వే నెంబర్ అంత నిషేధిత జాబితాలో బ్లాక్ చేయటం జరిగిందని భూ భారతి లో మాత్రం కోర్ట్ వివాదం ఉన్న వారి భూమి మాత్రమే నిషేధిత జాబితాలో ఉంచటం జరుగుతుందని తెలిపారు. ధరణిలో వారసత్వం భూములు పట్టా మార్పిడి చేసేటప్పుడు కొంత మంది వారసులు మాత్రమే వచ్చి భూమిని పట్టా చేపించుకునే వాళు అని తర్వాత మిగిలిన వారసులు వచ్చి మాకు తెలీయకుండా కొంతమంది మాత్రమే పట్టా చేపించుకున్నారని పిర్యాదు చేస్తే మా పరిధిలో లేదు కోర్ట్ ద్వారా పరిష్కరించుకోవాలని తహసీల్దార్ లు చెప్పేవారు అని కానీ భూ భారతి ద్వారా క్షేత్ర స్థాయి లో విచారణ చేపట్టి వారసులు వివరాలు తెలుసుకున్న తర్వాత మాత్రమే భూమి పట్టా మార్పిడి జరుగుతుందని అప్పటికి ఏమైనా సమస్య ఏర్పడితే తహసీల్దార్ వద్ద ఏమైనా తప్పు జరిగితే ఆర్డీఓ కి, ఆర్డీఓ వద్ద తప్పు జరిగితే కలెక్టర్ కి అప్పీల్ చేసేలా రెండు అంచేలా అప్పీల్ వ్యవస్థను భూ భారతిలో పొందుపర్చారని అన్నారు. రిజిస్ట్రేషన్ లావాదేవీలు చేసేటప్పుడు కొన్న భూమికి, అమ్మినవారి మిగిలిన భూమికి, హద్దులతో కూడిన మ్యాప్ ని పాస్ పుస్తకాలలో ప్రింట్ ఇస్తామ తెలిపారు మనుషులకి ఆధార్ నెంబర్ వల్లె భూములకి భూధార్ యూనిక్ నంబర్ ఇస్తారని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. రెవిన్యూ బృందాలు గ్రామాల వారీగా భూ సమస్యలు పరిశీలించి రైతులకి మేలు జరిగేలా పాస్ పుస్తకాలు జారీ చేయటం జరుగుతుందని తెలి పారు. సమావేశం కి వచ్చిన ప్రతి ఒక్కరు భూ భారతి చట్టం గురించి తెలియని ప్రజలకి చెప్పాలని సూచించారు. తదుపరి జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించేందుకు భూ భారతి చట్టం రూపొదించారాని తెలిపారు. ధరణి అమలు తర్వాత వి ఆర్ ఓ, వి ఆర్ ఎ లు రద్దు కావటం, తహసీల్దార్ లకి అధికారాలు లేకపోవటంతో చిన్న చిన్న సమస్యలు ఎవరికీ చెప్పాలో తెలియక రైతులు చాలా ఇబ్బంది పడ్డారని తెలిపారు. ధరణిలో చిన్న చిన్న సమస్య లకి కోర్టుల చుట్టూ రైతులు తిరిగినారని భూ భారతిలో అప్పీల్ వ్యవస్థ చేర్చారని తెలిపారు. మేళ్లచెర్వు మండలంలో 1620 సాదాభైనామా ధరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని క్రమబద్దికరించి రికార్డులలో నమోదు చేసి వారికి పాస్ పుస్తకాలు జారీ చేస్తామని తెలిపారు. త్వరలో రెవిన్యూ వ్యవస్థ బలపర్చేందుకు గ్రామపాలనాధికారులు రాబోతున్నారని జూన్ 2 తరువాత భూ సమస్యలు గ్రామ స్థాయి లోనే పరిష్కరించటం జరుగుతుందని తదుపరి మేళ్లచెర్వు తహసీల్దార్ జ్యోతి పిపిటి ద్వారా భూ భారతి చట్టంను రైతులకి క్లుప్తంగా సెక్షన్ ల వారీగా వివరించారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ శ్రీనివాసులు, మండల స్పెషల్ అధికారి పద్మ, ఎంపిడిఓ ఖాజా ఆజగర్ అలీ, మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక దేశ్ ముఖ్, పి ఎ సి ఎస్ చైర్మన్లు శంబిరెడ్డి, రవీందర్ రెడ్డి, కోటిరెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ శంబిరెడ్డి రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పదేళ్లు అధికారంలో ఉండేది మేమే : రేవంత్

1వ పేజీ తరువాయి

**కెసిఆర్ పదేళ్లు ఫాంహౌజ్ లోనే ఉంటారు**



అధికారం, ఆదాయం ఉంటేనే పనిచేస్తారా అం టూ సిఎం రేవంత్‌రెడ్డి కెసిఆర్‌పై ఫైర్ అయ్యారు. తెలంగాణలో పదేళ్లు మేమే అధికారంలో ఉంటామని, కెసిఆర్ పదేళ్లు ఫాంహౌజ్‌లోనే ఉంటారని ఆయన ఎద్దేవా చేశారు. ఆ తర్వాత కెసిఆర్ చరిత్ర అక్కడే పరిసమాప్తం అవుతుందని సిఎం రేవంత్ పేర్కొన్నారు. బిఆర్‌ఎస్ సభకు ఎన్ని బస్సులు అడిగినా ఇవ్వాలని అధికారులను ఆదేశించానని, బిఆర్‌ఎస్ సభకు పూర్తిగా సహకరించామని సిఎం రేవంత్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం కూడా బలంగా ఉండాలని ఆయన సూచించారు. కెసిఆర్ సభలో ఒక్క ప్రజాసమస్యను అయినా ప్రస్తావించారా అని చెప్పాలని సిఎం డిమాండ్ చేశారు. తాము తీసుకొచ్చిన పథకాలపై చర్చకు సిద్ధమా అని కెసిఆర్‌కు ఆయన సవాల్ విసిరారు. కెసిఆర్ ఫ్యామిలీ తెలంగాణ మీద పడి దోచుకుంది నిజం కాదా? ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పా ర్టీ ఏ విధంగా విలన్ అయ్యింది, తెలంగాణ ఇచ్చినందుకు విలన్ అయ్యిందో చెప్పాలన్నారు. మంది పిల్లలకు ఉ ద్యోగాలు ఇవ్వకుండా మీ ఇంట్లో వాళ్లకు కెసిఆర్ పదవులు ఇవ్వలేదా? అని సిఎం రేవంత్ ప్రశ్నించారు.

**నేటి తరానికి బసవేశ్వరుడు ఒక స్ఫూర్తి**

నేటి తరానికి బసవేశ్వరుడు ఒక స్ఫూర్తి అని, ఆ యన ఒక సంఘసంస్కర్త అని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సామాజిక వివక్షకు వ్యతిరేకంగా బసవేశ్వరుడు పోరాడారని ఆయన పేర్కొన్నారు. విప్లవ కారుడు అంటే తుపాకులు పట్టుకోవాల్సిన అవసరం లేదని సిఎం పేర్కొన్నారు. విప్లవాత్మకమైన మార్పు తెచ్చే ఎవరైనా విప్లవకారుడేనని సిఎం తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం కోసం పనిచేస్తున్నామని సిఎం అన్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన అందిస్తున్నామని, తమ ప్రజాప్రతినిధులం దరూ బాధ్యతతో పనిచేస్తున్నారని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రాహుల్ గాంధీపై బసవేశ్వరుడి ప్రభా వం ఎక్కువని సిఎం అన్నారు. ప్రభుత్వ తప్పిదాలు సరిదిద్దేలా ప్రతిపక్ష వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నామని, అలాగే, ప్రజల అభివృద్ధి జీవన ప్రమాణాలు పెం చేలా రాజ్యాంగం ఏర్పాటు చేసుకున్నట్లు సిఎం తెలిపారు. 12 వ శతాబ్దంలోనే సమాజంలో అనేక మార్పు లకు పునాదులు వేసిన విప్లవకారుడు బసవేశ్వరుడని ఆయన పేర్కొన్నారు. ఆయన జయంతి రోజున పదోతరగతి ఫలితాలు విడుదల చేసుకోవడం సంతోషంగా ఉ ందన్నారు. బసవన్న స్ఫూర్తితో తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కుల, మత, లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన అభ్యుదయవాది బస వన్న బసవేశ్వర స్ఫూర్తితోనే పంచాయతీ రాజ్ పార్లమెంటరీ వ్యవస్థను మనం తెచ్చుకున్నామన్నారు. ప్రతి మనిషి గౌరవంగా బ్రతికేలా ప్రభుత్వాలు ప్రణాళికలు రూపొందించాలని సిఎం రేవంత్ సూచించారు.

తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయిందా? అని మండిపడ్డారు. బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు ఎన్ని బస్సులు కావాలంటే.. అన్ని బస్సులు ఇవ్వాలని చెప్పామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం కూడా బలంగా ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు. బీఆర్‌ఎస్ సభలో ప్రభుత్వానికి ఏవైనా సూచనలు.. సలహాలు ఇస్తారని భావించామని.. కానీ అలా జరగలేదన్నారు సీఎం. ప్రతిపక్ష అయిన కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ ప్రతిపక్ష పాత్ర పోషించడం లేదని.. ఆ పార్టీ నేతలకు ప్రజా సమస్యలు పట్టవా అని సీఎం ప్రశ్నించారు. ప్రజాసమస్యలను పట్టించుకోకుండా.. ఫాంహౌస్‌లో ఉంటూ.. రాబోయే తరాలకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారని కేసీఆర్‌ను సీఎం ప్రశ్నించారు. వచ్చే పదేళ్లు తామే అధికారంలో ఉ ంటామని.. కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితం అవుతారన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను.. గత పదేళ్లు కోతుల గుంపునకు ఇచ్చినట్లైందంటూ సీఎం తీవ్ర విమర్శలు చేశారు. ఏ అంశంపై నైనా చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న సీఎం రేవంత్.. కేసీఆర్ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. తమ నిర్ణయాల్లో ఏవైనా లోపాలుంటే చెప్పాలన్నారు. పదేళ్లు మీరు దోచుకుని.. మమ్మల్ని తెలంగాణ ద్రోహులు అంటారా అంటూ ఓ రేంజ్‌లో ఫైర్ అయ్యారు. తెలంగాణను ఇచ్చింది కాంగ్రెస్ కాదా అని ప్రశ్నించారు. కేసీఆర్ ఉద్యోగం ప్రజలు ఎందుకు పీకేశారో అర్థం కాలేదా అని అన్నారు.

కేసీఆర్.. అధికారంలో ఉంటేనే పనిచేస్తారా.. అధికారంలో లేకపోతే గాలికొదిలేసి పోతారా అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ తెచ్చిన ఏ పథకం ఆగిందో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం, రుణమాఫీ, ఉద్యోగాలపై చర్చిద్దామని.. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని సీఎం సవాల్ చేశారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కేసీఆర్‌కు కనిపించడం లేదా అని సీఎం ప్రశ్నించారు.

# మహబూబాబాద్ ఫస్ట్ వికారాబాద్ లాస్ట్

1వ పేజీ తరువాయి

**రెండు పాఠశాలల్లో ఒక్క విద్యార్థీ పాస్‌కాలేదు**

రాష్ట్రంలో 4,629 పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, రెండు ప్రైవేట్ స్కూళ్లలో ఒక్క విద్యార్థి కూడా పాస్ కా లేదు. గురుకుల విద్యార్థులు మరోసారి సత్తా చాటారు. గురుకులాల్లో 98.79శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఎయిడెడ్, ప్రభుత్వం, జిల్లా పరిషత్ పాఠశాలల్లో రాష్ట్ర సరాసరి కన్న తక్కువ ఉత్తీర్ణత సాధించాయి. పదవ తరగతి పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 5,07,107 మంది విద్యార్థులు హాజరు కాగా 4, 96,374 మంది ఉత్తీర్ణులయ్యారు. అందులో రెగ్యులర్ విద్యార్థులు 4,96,374 మంది హాజరుకాగా, 4,60,519 మంది ఉ త్తీర్ణత సాధించారు. అలాగే 10,733 మంది ప్రైవేట్ విద్యార్థు లు హాజరు కాగా, 6,141 మంది ఉత్తీర్ణులయ్యారు. 2,50, 345 మంది బాలికలు పది పరీక్షలకు హాజరుకాగా, 2,46, 029 మంది ఉత్తీర్ణత సాధించగా, 2,28,608 మంది బాలురకు 2,31,911 మంది ఉ త్తీర్ణులయ్యారు.

**మెమోల్లో సబ్జెక్టుల వారీగా మార్కులు**

రాష్ట్రంలో ఇప్పటివరకు పదో తరగతిలో సబ్జెక్టుల వారీగా గ్రేడ్లతో పాటు సిజిపిఎ ఇచ్చే వారు. ఈసారి మెమోల్లో సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడ్లు ఇచ్చారు. మెమోలో సబ్జెక్టుల వారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడ్‌తో పాటు సబ్జెక్టుల వారీగా పాసయ్యారా..? ఫెయిలయ్యారా..? పేర్కొన్నారు. సిబిఎస్‌ఇలో అన్ని సబ్జెక్టుల మార్కులు కూడి, మొత్తం ఎన్ని మార్కులో ఇవ్వడం లేదు. ఈసారి రాష్ట్రంలో కూడా అదేవిధానాన్ని అమలు చేశారు. మెమోల్లో బోధనేతర అంశాల్లో గ్రేడ్లు ఇచ్చారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ స్కిల్స్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరికులర్ అంశాలకు సంబంధించిన గ్రేడ్లను మెమోలో ఇచ్చారు. అలాగే వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీస్‌కు సంబంధించిన గ్రేడ్లు కూడా ముద్రిస్తారు.

**మహబూబాబాద్ ఫస్ట్ .. వికారాబాద్ లాస్ట్**

టెన్త్ ఫలితాల్లో అత్యధికంగా మహబూబాబాద్ జిల్లాలో 99.29 శాతం ఉత్తీర్ణులు కాగా అతి తక్కువగా వికారాబాద్ జిల్లాలో 73.97 శాతం ఉత్తీర్ణత నమోదైంది. 99.09 శాతం ఉత్తీర్ణతతో సంగారెడ్డి జిల్లా రెండవ స్థానంలో, 98.81 శాతం ఉత్తీర్ణతతో జనగాం జిల్లా మూడో స్థానంలో ఉన్నాయి. మార్చి 21 నుంచి ఏప్రిల్ 3 వరకు నిర్వహించిన పదవ తరగతి పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 5,07,107 మంది విద్యార్థులు హాజరు కాగా 4,96,374 మంది ఉత్తీర్ణులయ్యారు.

**జూన్ 3 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ**

పదవ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి 13 వరకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది. ఈ పరీక్షలకు సంబంధించిన ఫీజు చెల్లింపునకు తుది గడువు మే 16గా నిర్ణయించారు. ఫెయిలైన విద్యార్థుల కోసం విద్యార్థులకు రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు అవకాశం ఉంటుంది. రీ– కౌంటింగ్‌కు రూ. 500, రీ–వెరిఫికేషన్‌కు రూ. వెయ్యి ఫీజు చెల్లించాలని అన్నారు. పాఠశాలల్లో మే 16వ తేదీ లోపు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫీజు చెల్లించాలి.

పరీక్షలకు హాజరైన విద్యార్థులు : 4,94,374
ఉత్తీర్ణత సాధించవారు : 4,60,519
ఉత్తీర్ణత శాతం : 92.78
పరీక్షలకు హాజరైన బాలికలు : 2,46,029
ఉత్తీర్ణత సాధించిన బాలికలు : 2,31,911
బాలికల ఉత్తీర్ణత శాతం : 94.26
పరీక్షలకు హాజరైన బాలురు : 2,50,345
ఉత్తీర్ణత సాధించిన బాలురు : 2,26,608
బాలుర ఉత్తీర్ణత శాతం : 91.32

| మీడియం | హాజరైన విద్యార్థులు | ఉత్తీర్ణులైన విద్యార్థులు | ఉత్తీర్ణత శాతం |
|---|---|---|---|
| తెలుగు | 53,559 | 44,698 | 83.46 |
| ఇంగ్లీష్ | 4,35,138 | 4,09,068 | 94.01 |
| ఉర్దూ | 7,253 | 6,362 | 87.72 |
| ఇతర మీడియం | 424 | 391 | 92.21 |

# ఎపిలో ఒకేరోజు రెండు విషాదాలు

1వ పేజీ తరువాయి

మూడు సంవత్సరాల క్రితం వీరికి వివాహమైంది. ప్రస్తుతం వీరికి వర్క్ ఫ్రమ్ హోమ్ కావడంతో ఇంటికి వచ్చారు. వీరంతా విశాఖపట్నం నగరానికి చెందిన వారు. ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోడీ స్పందించారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపిన ప్రధాని క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. మరణించిన వారి కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేలు అందిస్తామన్నారు.

**కలచి వేసింది : సిఎం చంద్రబాబు**

ఈ సంఘటనపై ఎపి సిఎం చంద్రబాబునాయుడు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. భారీ వర్షాల కారణంగా గోడ కూలిన ఈ ఘటనలో మరణించిన వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పరిస్థితిపై జిల్లా కలెక్టర్, ఎస్పీతో మాట్లాడానని, గాయపడిన వారికి చికిత్స అందించాలని ఆదేశించినట్లు ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. ఈ విషాద ఘటనపై చంద్రబాబు ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీతో విచారణకు ఆదేశించారు. చనిపోయినవారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షల చొప్పున పరిహారం, గాయపడిన వారికి రూ.3 లక్షల పరిహారం ప్రకటించారు. బాధిత కుటుంబ సభ్యులకు దేవాదాయ శాఖల పరిధిలోని ఆలయాల్లో అవుట్‌సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం ఇవ్వాలని తీసుకున్నారు. గోడ కూలి భక్తులు మరణించడంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భక్తుల మృతి తీవ్ర ఆవేదన కలిగించిందన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

**బాధిత కుటుంబాల జగన్ పరామర్శ**

సింహాచలంలో జరిగిన ప్రమాదానికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని, ఈ ఘటనపై న్యాయవిచారణకు ఆదేశించాలని వైసిపి అధినేత వైఎస్ జగన్ డిమాం డ్ చేశారు. చందనోత్సవానికి ఆరు రోజుల ముందు గోడ కట్టారన్న జగన్ హడావిడిగా నిర్మించారన్నారు. కనీసం భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారని ముందుగా అంచనా వేసినా తగినముందస్తు చర్యలు తీసుకోలేదని జగన్ ఫైర్ అన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన ఏడాదిలో ఎన్ని ప్రమాదాలు జరిగాయో అందరూ చూస్తున్నారు కదా? అని జగన్ ప్రశ్నించారు. సింహాచలం ప్రమాదంలో బాధిత కుటుంబాలను పరామర్శించిన అనంతరం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడారు. విచారణ కమిటీ పేరుతో చంద్రబాబు మ..మ అనిపించడం తప్ప అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకునేది లేదని తెలిపారు.

**ఆరుగురు దుర్మరణం**


ఎపిలోని నెల్లూరు జిల్లా కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం వద్ద మంగళవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అదుపు తప్పిన కారు ఓ ఇంట్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదం లో ఇంట్లో ఉన్న వెంకట రమణయ్య (50) అక్కడికక్కడే దుర్మరణం చెందారు. స్థానికంగా విషాద ఛాయలు అలముకున్నాయి. కారులో ప్రయా ణిస్తున్న వారు నారాయణ మెడికల్ కాలేజీలో మెడిసన్ సెకండియర్ చదువుతున్న ఆరుగురు వైద్య విద్యార్థులు. వారు బుచ్చిరెడ్డిపాలెం వద్ద స్నేహి తుడి అక్క నిశ్చితార్థ కార్యక్రమం ముగించుకుని తిరిగి వస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగా త్రులను చికిత్స కోసం నెల్లూరులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై సిఎం చంద్రబాబు, విపక్షనేత జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# 10వ తరగతి పరీక్ష ఫలితాలలో హైదరాబాద్ కాకతీయ హై స్కూల్ విద్యార్థుల ప్రభంజనం




భానుపురి, ఏప్రిల్ 30 (సూర్య సేన) : పదవ తరగతి ఫలితాలలో హైదరాబాద్ కాకతీయ విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రభంజనం సృష్టించారని పాఠశాల కరస్పాండెంట్ కే సంతోష్ 600 మార్కులకు గాను అనంతుల హాసిని 577, డి. లోకేష్ 560, జి.నిధిశ్రీ 558, డి కీర్తన 558, డి శివ 555 ఏ అమూల్య 545, కె అనూష 535 పి స్వాతిక 534, డి శ్రీవల్లి 525, ఏం కరణ్ 522, జి సాయి వివేక్ 518, కే సాయి చరణ్ 518, జి సంస్కృతి 515, భవ్య శ్రీ 510, ఎండి. ముస్కాన్ 510, ఇలా మొత్తం 23 మంది విద్యార్థుల్లో 15 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. మొత్తం 23 మంది విద్యార్థులలో 100% ఉత్తీర్ణులు సాధించారని తెలిపారు. ఉ త్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ కె. సంతోష్ అభినందనలు తెలియజేశారు.

# పది ఫలితాల్లో విధ్యాభారతి విద్యార్థుల ప్రభంజనం







భానుపురి, ఏప్రిల్ 30 (సూర్య సేన) : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విధ్యాభారతి హైస్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించారు. 600 మార్కులకు గాను 580 మార్కులు సాధించి ఉత్తమ స్థానం లో నిలిచారు పాఠశాల కరస్పాండెంట్ నంద్యాల నరేందర్ రెడ్డి విద్యార్థిని, విద్యార్థులకు శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేశారు. ఈ పరీక్ష ఫలితాలలో మొదటి స్థానంలో వంశిక శ్రీ హరిణి – 580 మార్కులు రెండవ స్థానంలో మణి కర్ణిక – 568 మార్కులు సాధించగా 500 మార్కులకు పైగా ఏడుగురు విద్యార్థులు సాధించారు. 600 మార్కులకు గాను 580 మార్కులు సాధించి ఉత్తమ స్థానం లో నిలిచారు పాఠశాల కరస్పాండెంట్ నంద్యాల నరేందర్ రెడ్డి విద్యార్థిని, విద్యార్థులకు శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మరియు ఉపాధ్యాయిని , ఉపాధ్యాయులు అభినందించారు.

# ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఉత్తీర్ణత...



503 మార్కులు సాధించిన బట్టు అనూష

చౌటుప్పల్ ప్రతినిధి, ఏప్రిల్ 30 (సూర్య సేన): 10వ తరగతి 2025 సంవత్సరం ప్రైవేటు పాఠశాలలకు దీటుగా చౌటుప్పల్ మున్సిపాలిటీ లింగోజిగూడెంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించి తమ సత్తా చాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ఉత్తీర్ణులైన విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పాఠశాలలో 9 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాసి 100% ఫలితాలు సాధించడం చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. బట్టు అనూష అనే విద్యార్థిని 503 మార్కులతో చౌటుప్పల్ మండల స్థాయి ర్యాంకును సాధించిందని తెలిపారు. మంచి మార్కులతో విద్యార్థులు ఉత్తీర్ణులైనందుకు గ్రామ ప్రజలు కూడా అభినందించారని తెలిపారు. మునుముందు పాఠశాలలో విద్యార్థులు పరీక్షలలో మంచి ఫలితాలు సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు కూరెళ్ళ శ్రీనివాస్, ఉపాధ్యాయులు మాధవ రెడ్డి ,అరుణ, పురుషోత్తమ చారి,విజయలక్ష్మి,రమేష్ రెడ్డి, బండి అనిల్ కుమార్ రెడ్డి, దేవేందర్ పాల్గొన్నారు.

## పది ఫలితాలలో జిల్లా పరిషత్ హైస్కూల్ టాపర్ గా అఖిల్ కుమార్ నాయక్



జడ్చర్ల ప్రతినిధి, ఏప్రిల్ 30 (సూర్య సేన) : బుధవారం విడుదలైన పదవ తరగతి రిజల్ట్ లో లింగంపేట్ గ్రామం నల్లకుంట తండాకు చెందిన అఖిల్ కుమార్ నాయక్ 515 మార్కులు సాధించి కోడుగల్ హై స్కూల్ టాపర్ గా నిలిచిన కోడుగల్ హై స్కూల్ ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న అఖిల్ నాయక్ హై స్కూల్ టాపర్ గా నిలవడం పట్ల పాఠశాల యాజమాన్యం తాండవాసులు లింగంపేట్ గ్రామ ప్రజలు విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# వివక్షతలు లేని సమసమాజ స్థాపనే లక్ష్యం

- దళితులపై జరుగుతున్న దాడులు, రాజ్యాంగంలోని హక్కులను కాపాడుకునే దిశగా పోరాటం
- వివక్షతలను, ప్రతిఘటిస్తూ కెవిపిఎస్ పోరాటాలు
- కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు



సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 30 (సూర్య సేన): వివక్షతలు లేని సమసమాజ స్థాపనే ధ్యేయంగా సామాజిక, పోరాటాలకు పదునుపెడుతూ ఆత్మగౌరవం, సమానత్వం, కులనిర్మూలనకై కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం పోరాడుతుందని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు స్పష్టం చేశారు. కెవిపియస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి స్థానిక మినీ ట్యా%శీ%క్ బండ్ వద్ద జిల్లా కార్యదర్శి కోట గోపి అధ్యక్షతన నిర్వహించిన పూలే,అంబెడ్కర్ జన జాతర సభలో ఆయన మాట్లాడారు. దేశంలో అస్పృశ్యత, అంటరానితనం, కులవివక్షత, సామాజిక దోపిడి వంటి అసమానతలపై అక్షరయుద్ధం చేసిన యోదులు మహాత్మజ్యోతిరావు పూలే, డా? బాబాసాహెబ్ అంబేడ్కర్ లని ఆయన కొనియాడారు. సమాజంలో వారు ఎదుర్కొన్న కులవివక్షతలే వారిని శక్తివంతులుగా తయారు చేసిందన్నారు. త్రాగే నీళ్లు, చదువుకునే చదువు దగ్గర అవమానం ప్రారంభమై, లెక్కకు దొరకని అంతరాలను చవిచూసారని పేర్కొన్నారు. అవమానాలు ఎదుర్కొన్న చోటనే హక్కులను సాదించుకోవాలనే దృఢసంకల్పంతో అంతరాలకు కారణమైన మూలాలను వారు పెకిలించారని చెప్పారు. అవమానాలకు గురవుతున్న అణగారిన దళిత



వర్గాలజీవితాలలో ఆత్మగౌరవం, మానవ విలువలు నింపడానికి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం న్యాయమనే భావనలను బలమైన ఆయుధాలుగా ఎంచుకొని మానవతా పోరాటానికి నాంది పలికారని కొనియాడారు. దళితుల, గిరిజనులు, మహిళల, బడుగుల, మైనార్టీ ప్రజలలో చైతన్యాన్ని రగిలిస్తూ రెండున్నర దశాబ్దాలకు పైగా నిర్విరామమైన సామాజిక పోరాటాలను నిర్మిస్తూ ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలతో కెవిపియస్ ప్రజాక్షేత్రంలో నిలబడిందని పేర్కొన్నారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పురోభివృద్ధి చెందుతున్న క్రమంలో నేటికి అంటరానితనం, కులవివక్షతలు, మూఢనమ్మకాలు, సాంఘిక బహిష్కరణలు, దాడులు, హత్యలు, అత్యా చారాలు ఈ దేశంలో యదేచ్ఛగా కొనసాగుతున్నాయని మండిపడ్డారు. రాజ్యాంగంలో 14వ, 15వ ఆర్టికల్స్ వివిధ రకాల అసమానత్వాలను, వివక్షతలను, నిషేధిస్తూ స్పష్టంగా చెప్పబడిందని పేర్కొన్నారు. రాజ్యంగాన్ని కాపాడాల్సిన వివక్షతలను రూపుమాపాల్సిన పాలకులే అంతరాలను సృష్టిస్తూ, రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగాన్ని, రాజ్యాంగంలోని హక్కులను కాపాడుకునే దిశగా కెవిపిఎస్ పోరాడుతుందన్నారు. దళితులపై జరుగుతున్న దాడులు, వివక్షతలను, ఎప్పటికప్పుడు ప్రతిఘటిస్తూ శక్తివంచన లేకుండా కెవిపిఎస్ పోరాటాలను నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఇదే క్రమంలో మహనీయులు అందించినటువంటి స్ఫూర్తిని మరింత ప్రజలలోకి తీసుకెళ్లడానికి, ఆధిపత్య వర్గాలు, పాలకులు పెంచి పోషిస్తున్నటువంటి వివక్షతలను చేదించడానికి కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. సూర్యాపేట జిల్లాలో నేటికి అనేక గ్రామాల్లో, పట్టణాల్లో దళితుల పట్ల కులవివక్షత, అణిచివేత, దౌర్జన్యాలు, కులాంతర వివాహితులను వేధించడం, హత్యచేయడం, రచ్చబండల మీద కూర్చోనియకపోవడం లాంటివి జరుగుతున్నాయన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం వండే మహిళల పట్ల వివక్షత, దళిత కూలీలకు సపరేటుగా నీళ్ళ బిందలతో నీళ్ళు ఇవ్వడం, పట్టణాల్లో దళితులకు ఇండ్లు కిరాయికి ఇవ్వకపోవడం వంటి వివక్షతలపై కెవిపిఎస్ యుద్ధప్రాతిపదికన సంఘటన ప్రదేశాలకు చేరుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకోపోయి వేగ వంతంగా పరిష్కరించడంలో ముందంజలో ఉందన్నారు. సంక్షేమ హాస్టళ్ళ సమస్యలపై నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తునే ఉందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లో, సెక్షన్ కేటాయింపులలో వివక్షతలను విడనాడాలని ప్రభుత్వాన్ని కోరారు. అంతకుముందు మహాత్మజ్యోతిరావు పూలే, డా? బాబాసాహెబ్ అంబేడ్కర్ చిత్రపటాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముందు ప్రజానాట్య మండలి కళాకారులచే ఆట, పాట, మాట కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ రైతు సంగంజిల్లా అధ్యక్షులుమల్లు నాగార్జున రెడ్డి, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తల్లమళ్ల హుస్సేన్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు వసంత సత్యనారాయణ పిళ్లై, కెవిపియస్ జిల్లా అధ్యక్షుడు మరి నాగేశ్వర్ రావు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు,ఎం.ఇ.ఎఫ్. జిల్లా అధ్యక్షులు వల్లపట్ల క్రిష్ణ, నర్సింహారావు, మాల ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు నామ నాగయ్య,పి.ఎన్.ఎం. జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్పుల వెంకన్న,మంగలపల్లి అయోధ్య, గిరిజన సంఘం నాయకులు మోతిలాల్ నాయక్,పిండిగా నాగమణి, టేకుల సుధాకర్, దేవరకొండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మాల్లూరు ఆలయ కమిటీ చైర్మన్ పాలకమండలిని ఆదివాసులకే కేటాయించాలి

- ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మంగపేట మండల అధ్యక్షుడు పోలేబోయిన ఆదినారాయణ డిమాండ్



మంగపేట, ఏప్రిల్ 30 (సూర్యసేన): ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు గ్రామంలో కొండపై వెలసి ఉన్న శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామిని పూర్వం నుండి దట్టమైన అడవులు ఉన్నప్పటికీ కాలి నడకన వేళ్లి ఆదివాసుల లే ఆరాధ్య దైవంగా కొలవబడుతుండె వారు స్వామివారు అమ్మవార్లు పూర్వం నుండి ఆదివాసి సంస్కృతి సంప్రదాయాల మేరకు ఆదివాసి సంప్రదాయాలతో డోలు వాయిద్యాల పందిళ్లతో అలంకరించి సేవ తీస్తూ శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి ఆదిలక్ష్మి చెంచులక్ష్మి అమ్మవార్ల దట్టమైన అడవి ఉన్నప్పటికీ జాతరను ఘనంగా ఆదివాసులు నిర్వహించుకునేవారు పూర్వం నుండి నిత్యం ఆదివాసులు కొలిచే దేవతా మూర్తులు గా దేవతా దేవుడుగా భావించి స్వామి అమ్మవారి కళ్యాణం ఆదివాసులు ఘనంగా జరుపుకునే వారు ఈ యొక్క కొండపై వెలిసిన లక్ష్మి నరసింహ స్వామిని ఆదివాసులు కొలుచుకునేవారు పూర్వం నుండి ఆదివాసుల ఈ దేవత మూర్తులు ఆరాధ్య దైవంగా కొలిచేవారు ఆదివాసుల ఆదరణలో ఉన్నందున ఈ యొక్క దేవస్థానం చైర్మన్ పాలకమండలిని ఆదివాసీలనే నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆదివాసి ప్రజాసంఘాల జేఏసీ అధ్యక్షుడు పోలేబోయిన ఆదినారాయణ ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు,అన్నెబోయిన సమ్మయ్య, తోలెం నర్సింహా రావు, తోలేం సుధాకర్, జబ్బ నరేష్,నల్లెబోయిన లక్ష్మణ్ దొర, పూనెం రాములు , కొమరం రవి, తదితరులు పాలొగొన్నారు.

# పాత్రికేయ సంఘాలు పాలకుల పక్షం కారాదు

- -టీడబ్ల్యూజేఎఫ్ పాత్రికేయుల పక్షాన పోరాడుతుంది
- -రాష్ట్రవ్యాప్తంగా నెంబర్ వన్ స్థానంలో నిలవాలి
- -హన్మకొండ,వరంగల్ జిల్లాల్లో భారీగా సభ్యత్వ నమోదు
- -ఫెడరేషన్ లో చేరిన ఇతర యూనియన్ నేతలు
- -రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



హైదరాబాద్ / హన్మకొండ, ఏప్రిల్ 30 (సూర్య సేన): రాష్ట్రంలో జర్నలిస్టుల పక్షాన పోరాడే ఏకైక సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) అని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. జర్నలిస్టులకు అండగా ఉండేందుకు ఏర్పడిన ఏకైక ట్రేడ్ యూనియన్ ఇదే అని అన్నారు. రాష్ట్రవ్యాపితంగా జరుగుతున్న ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జర్నలిస్టుల నుంచి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. బుధవారం హన్మకొండ లోని టీజీవో భవన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ హన్మకొండ, వరంగల్ జిల్లాల సభ్యత్వ నమోదు కార్యక్రమం, వివిధ యూనియన్ ల నాయకుల చేరికల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు మరింత దారుణంగా మారుతున్నాయని, ఒకవైపు యాజమాన్యాలు, ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం, మరోవైపు దాడులు, అవమానాలు పెరిగిపోవడం జరుగుతుందని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు శిక్షణతో కూడిన వృత్తినైపుణ్యతను పెంపొందించుకొని విధినిర్వహణలో సమర్ధవంతంగా, సమిష్టిగా ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలోని కొన్ని ప్రధాన జర్నలిస్టు యూనియన్లు జర్నలిస్టుల పక్షం కాకుండా పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని విమర్శించారు. టీడబ్ల్యుజేఎఫ్ సంఘం పాలకుల పక్షాన కాకుండా కేవలం పాత్రికేయుల పక్షాన నిలిచి సమస్యలపై పోరాడుతుందని మామిడి సోమయ్య స్పష్టం చేశారు. ఈ సంఘంలో ఉన్న పాత్రికేయులు కూడా ప్రజల పక్షం ఉండాలని, ప్రజల సమస్యలపై స్పందించాలని కోరారు. పదవుల కోసం, పైరవీల కోసం పాలకుల కొమ్ముకాస్తూ జర్నలిస్టుల సంక్షేమాన్ని, సమస్యలను విస్తరిస్తున్న పాత్రికేయ సంఘాలను పాతరేసే సమయం ఆసన్నమైందని అన్నారు. ప్రభుత్వాల పక్షాన నిలిచి జర్నలిస్టులకు కనీసం ఇండ్ల స్థలాలు, పెన్షన్ సదుపాయం, చనిపోయిన జర్నలిస్టులకు తగిన ఆర్థిక సహాయం ఇప్పించలేక పోయిన సంఘాలను నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వాలు జర్నలిస్టులను పూర్తిగా విస్మరించాయని, గత బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేసిందని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు రాకపోవడానికి గత ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు, జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజు తగ్గింపు, ఇండ్ల స్థలాలు వంటి సమస్యలు పరిష్కరించాల్సి వుందని అన్నారు. హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో ఫెడరేషన్ నిర్వహించబోయే ఉద్యమాల్లో జర్నలిస్టులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఫెడరేషన్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు టీవీ రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు అశోక్ ల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్, వల్లాల జగన్, రాజశేఖర్, కార్యదర్శులు దయాసాగర్, చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జక్కుల విజయ్ కుమార్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు కుడుతాడి బాపురావు, హన్మకొండ జిల్లా కార్యదర్శి గోపాల్, వరంగల్ జిల్లా కార్యదర్శి స్వామిదాస్ తదితరులు పాల్గొన్నారు.

టీడబ్ల్యూజేఎఫ్ లో టీయూడబ్ల్యూజే సంఘం జర్నలిస్టులు


హన్మకొండ,వరంగల్ జిల్లాలకు చెందిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(టీయూడబ్ల్యూజే-143) యూనియన్ కు చెందిన దాదాపు వంద మంది నాయకులు, జర్నలిస్టులు టీడబ్ల్యూజేఎఫ్ లో చేరారు. టీయూడబ్ల్యూజే అనుబంధ చిన్న పత్రికల సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు అంతడుపుల శ్రీనివాస్ తో పాటు ఆ సంఘానికి చెందిన దాదాపు యాభై మంది జర్నలిస్టులు, సీనియర్ జర్నలిస్టు దామెర రాజేందర్ తో పాటు వివిధ పత్రికలకు చెందిన జర్నలిస్టులు ఫెడరేషన్ లో చేరారు. వీరందరికి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సభ్యత్వం ఇచ్చి సంఘంలోకి ఆహ్వానించారు.





# నేడే కార్మికుల దినోత్సవం 'మేడే'ను జయప్రదం చేయండి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు



మోతే ప్రతినిధి, ఏప్రిల్ 30 (సూర్యసేన) : నేడు అంతర్జాతీయ కార్మిక దినోత్సవమైన మేడే ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సిపిఎం పార్టీ మోతే మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అమెరికా దేశం చికాగో నగరంలో 1886 సంవత్సరం మే 1న పని గంటల కోసం కార్మికులు చేపట్టిన సమ్మె సందర్భంగా ఆనాటి పాలకుల ఆదేశాలతో చికాగో నగరంలోని హే మార్కెట్ లో కార్మికులపై పోలీసులు జరిపిన కాల్పుల్లో నలుగురు కార్మికులు మరణించారని అనేకమంది కార్మికులు రక్తం చిందించారని ఫలితంగా మరణించిన కార్మికులను స్మరిస్తూ 1989లో రెండవ ఇంటర్నేషనల్ సమావేశంలో అంతర్జాతీయంగా కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి మెరుగైన పని పరిస్థితుల కొరకు పోరాడే దినంగా మేడేను జరపాలని పిలుపునిచ్చారని అన్నారు. ఆనాటి నుండి మేడేను కార్మిక వర్గం దీక్షా దినంగా పాటిస్తూ ఉన్నారని తెలిపారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను హరిస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని వీటి ఫలితంగా 8 గంటల పని దినాన్ని 12 గంటలకు మార్చారని కనీస వేతనాలు కూడా లేకుండా చేశారని3 ఆవేదన వ్యక్తం చేశారు. మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ మే 1వ తేదీన మండల వ్యాప్తంగా కార్మిక వర్గం అంతా ఐక్యంగా కదిలి మేడేను దీక్షా దినంగా జరుపుకోవాలని కార్మికుల అడ్డాల వద్ద జెండాలు ఎగరేసి గ్రామాలు, మండల కేంద్రాల లో జరిగే ర్యాలీలు సభలలో అధిక సంఖ్యలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి ముల్కూరు గోపాల్ రెడ్డి, సిపిఎం మండల కమిటీ సభ్యులు నాగం మల్లయ్య, దోసపాటి శ్రీను, జంపాల స్వరాజ్యం, వెలుగు మధు చేగువేరా, ఎడమ పద్మ, మల్లయ్య, వెంకన్న పాల్గొన్నారు.

## బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి

- అనంతగిరి మండల బిజెపి సర్వసభ్య సమావేశం
- కడియం రామచంద్రయ్య

అనంతగిరి ప్రతినిధి, ఏప్రిల్ 30 (సూర్యసేన) : సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల బిజెపి సర్వ సభ్య సమావేశంలో ముఖ్యఅతిధి మండల సంవరచనా ప్రబారి కడియం రామచంద్రయ్య మాట్లాడుతూ బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతం చేయిటకు మండల ప్రభారి వ్యవస్థను రాష్ట్ర మొత్తం ఏర్పాటు చేయడం పార్టీ కార్యక్రమాల్లో కార్యకర్తలు చురుకుగా పాల్గొనే విధంగ చేయడం ప్రస్తుతం అంబేద్కర్ జయంతోత్సవాలపై, అటల్ బిహారీ వాజపేయి జయంతోత్సవాలపై, వన్ నేషన వన్ ఎలక్షన్" ప్రతినెల జరిగే మన్ కీ బాత్ ప్రోగ్రాం ఫీడ్ బ్యాక్ వివరాలు నివేదిక ఇవ్వాలని కోరారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షులు సిహెచ్ సతీష్, అధ్యక్షత వహించగా బీజేపీ సీనియర్ నాయకుడు వంగవీటి శ్రీనివాసరావు, దండా శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా కావా సభ్యులు మల్లె బోయిన వెంకటేష్ యాదవ్, సైదులు మండల బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## 10 ఫలితాలలో గ్రీన్ గ్రోవ్ విద్యార్థుల విజయ దుందుభి

చౌటుప్పల్ ప్రతినిధి, ఏప్రిల్ 30 (సూర్యసేన) : చౌటుప్పల్ మండలంలో గల క్వీన్స్ హైస్కూల్ ( గ్రీన్ గ్రోవ్ క్యాంపస్ ) విద్యార్థులు 2025 సంవత్సరం 10వ తరగతి ఫలితాలలో 50% పైగా విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించి మండల స్థాయిలో ప్రథమంగా నిలిచారు, ఏ వన్ గ్రేడ్లు సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్ పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి,, మరియు పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి అభినందించి విద్యార్థులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా గ్రీన్ గ్రోవ్ పాఠశాల 100% ఉత్తీర్ణత సాధిస్తూ ఈ సంవత్సరం కూడా ఆ విజయాన్ని అందుకున్నందుకు సంతోషాన్ని వెలిబుచ్చారు. విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలతో పాటు చక్కటి ఐఐటీ ఫౌండేషన్ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తూ విద్యార్థుల భవితకు పునాది వేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సంపాదకీయం

గురువారం, మే 1, 2025

### మాయదారి మధ్యవర్తిత్వం


పిట్టపోరు పిట్టపోరు పిల్లి తీర్చిందన్న చందంగా రష్యా–ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపేందుకు నడుం బిగించిన అగ్రరాజ్యాధినేత ట్రంప్ ఏకపక్ష నిర్ణయాలతో పీటముడి మరింత బిగుసుకుంటున్నట్లుగా కనిపిస్తోంది. క్రిమియా విషయంలో రష్యాకు అనుకూలంగా ఆయన చేస్తున్న ప్రకటనలు ఇందుకు ఆజ్యం పోస్తున్నాయి. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం అనంతరం అధికారికంగా ఉక్రెయిన్ కు దఖలుపడిన క్రిమియా.. రష్యాకే చెందుతుందంటూ ట్రంప్ మహాశయుడు ప్రకటించడం విడ్డూరం కాక మరేమిటి? రష్యా దౌర్జన్యంగా క్రిమియాను ఆక్రమించిందన్న సంగతి ఆయనకు తెలియదనుకోవాలా లేక అంతర్జాతీయ సమాజం ఇప్పటికీ క్రిమియాను ఉక్రెయిన్ లో అంతర్భాగంగా పరిగణిస్తోందన్న వాస్తవాన్ని ఆయన విస్మరించారనుకోవాలా? నయానో భయానో యుద్ధాన్ని విరమింపజేసి, ఆ ఘనతను తన ఖాతాలో వేసుకునేందుకు ఉవ్విళ్లూరుతున్న అమెరికా అధ్యక్షుడు అందుకు అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాల పట్ల ప్రపంచ దేశాలు విస్తుపోతున్నాయి. కయ్యానికి కాలుదువ్విన రష్యా అధినేత పుతిన్ తరపున వకాల్తా తీసుకుంటూ, ఉక్రెయిన్ అధ్యక్షుడిపై చీటికీ మాటికీ ఒంటికాలిపై లేస్తున్న ట్రంప్ తీరు గర్హనీయం. పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియల అనంతరం ఉక్రెయిన్ అధ్యక్షుడితో భేటీ అయిన ట్రంప్%ెూ% క్రిమియాను రష్యాకు అప్పగించేందుకు ఉక్రెయిన్ సిద్ధంగా ఉందంటూ విలేఖరుల ఎదుట ఏకపక్షంగా ప్రకటించడం ఆయన తెంపరితనానికి నిదర్శనం. తమ భూభాగాన్ని రష్యా పరం చేయడం అంత తేలిక కాదని, రాజ్యాంగంలో మార్పులు చేయడంతోపాటు దేశవ్యాప్తంగా ఓటింగ్ నిర్వహించవలసి ఉంటుందని ఉక్రెయిన్ చెబుతున్న మాటల్ని ఆయన ఖాతరు చేయకపోగా, క్రిమియాలో అధికశాతం ప్రజలు రష్యన్ భాషనే మాట్లాడతారనీ, ఆ ప్రాంతంలో రష్యా ఎంతోకాలంగా తమ సబ్ మెరైన్లను మోహరించినందున అది రష్యాకే చెందుతుందనీ చేస్తున్న వితండవాదం నివ్వెరగొలుపుతోంది. మధ్యవర్తిగా ఇరు దేశాలకు సామరస్య పరిష్కారాన్ని చూపవలసిన బాధ్యతను విస్మరించి, ఒక పక్షాన్ని ఇలా భుజానికెత్తుకోవడం సిగ్గుచేటు. రష్యన్ భాషను ఎక్కువమంది మాట్లాడుతున్నంతమాత్రాన దానిపై అధికారం ఆ దేశానికే చెందుతుందని తీర్పు ఇవ్వడం సమంజసమేనా? ప్రజాస్వామ్యయుగంలో దురాక్రమణలు, దౌర్జన్యాలకు తావులేదని ఆయనకు చెప్పేదెవరు? పైపెచ్చు, యుద్ధ విరమణకు తాము రూపొందించిన శాంతి ఒప్పందంలో క్రిమియాను చేర్చి, ఉక్రెయిన్ ను ఒప్పించేందుకు ఆయన సామ దాన భేద దండోపాయాలన్నీ ప్రయోగిస్తున్నారు. దక్షిణ ఉక్రెయిన్ లో నల్లసముద్రం వెంబడి ఉన్న క్రిమియా ఓ ద్వీపకల్పం. సముద్రజలాల్లో దేశసరిహద్దుల పరిరక్షణకు క్రిమియా కీలకం కావడంతో రష్యా ఎప్పటినుంచో ఈ ప్రాంతంపై కన్నువేసింది. అందులో భాగంగానే క్రిమియాలో తమ నౌకాదళ స్థావరాల ఏర్పాటుకు సంబంధించి ఉక్రెయిన్ తో గతంలో కీలకమైన ఒప్పందం కుదుర్చుకుంది. ఈమేరకు క్రిమియాలోని కీలకమైన సెవస్తోపోల్ నౌకాశ్రయాన్ని 2042 వరకూ రష్యన్ నౌకాదళం వినియోగించుకునేందుకు ఉక్రెయిన్ అంగీకరించింది. ఈ ఒప్పందాన్ని 2047 వరకూ పొడిగించుకునే వెసులుబాటు కూడా ఉంది. ఈ నౌకాశ్రయంలో పదిహేనేళ్లుగా రష్యన్ ఆధిపత్యమే కొనసాగుతుండగా, అది చాలదన్నట్లు 2014లో యావత్తు క్రిమియాను ఆక్రమించుకోవడం పుతిన్ దురహంకారానికి నిదర్శనం. అంతేకాదు, 2022లో ఉక్రెయిన్ తో యుద్ధం ప్రారంభించాక, తమ దళాలను ఎక్కువగా క్రిమియాలోనే మోహరించింది. దాంతోపాటు, క్రిమియాను చేజిక్కించుకున్నాక ఇప్పటివరకూ ఎనిమిది లక్షలమంది రష్యన్లు ఆ ప్రాంతానికి వలస రాగా, లక్షకు పైగా ఉక్రేనియన్లు ఇతర ప్రాంతాలకు తరలిపోయారు. క్రిమియాను స్థావరంగా చేసుకుని రష్యా సాగిస్తున్న దాడులను అడ్డుకునేందుకు ఉక్రెయిన్ గత్యంతరం లేని పరిస్థితుల్లో క్రిమియాపై దాడులు చేస్తోంది. రష్యాతో క్రిమియాను అనుసంధానించే కీలకమైన వంతెనను సైతం ఉక్రెయిన్ రెండు దఫాలుగా విచ్ఛిన్నం చేసింది. అమెరికా ఆధ్వర్యంలో ఒకవైపు శాంతియత్నాలు జరుగుతున్నా, పుతిన్ సంయమనం పాటించకుండా ఉక్రెయిన్ పై దాడులు జరుపుతూనే ఉన్నారు. రెండో ప్రపంచయుద్ధ విజయానికి 80వ వార్షికోత్సవం సందర్భంగా మూడు రోజులపాటు యుద్ధ విరమణను పాటిస్తున్నట్లు పుతిన్ ప్రకటించడం కంటితుడుపు చర్య మాత్రమే. ఆ తర్వాత మళ్లీ దాడులు ప్రారంభించరనే గ్యారంటీ ఏమీ లేదు. రష్యా దుందుడుకుతనానికి ముకుతాడు వేయవలసిన ట్రంప్ మహాశయుడు మాత్రం ఉక్రెయిన్ మెడలు ఎలా వంచాలా అన్నదే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆయా దేశాల చరిత్ర తెలియకుండా, అక్కడి సంస్కృతి సాంప్రదాయాల గురించి అధ్యయనం చేయకుండా, ప్రజల మనోభావాలను పట్టించుకోకుండా ఫలానా దేశాన్ని స్వాధీనం చేసుకుంటాం, ఫలానా దేశాన్ని నాశనం చేస్తామంటూ వదరుబోతు మాటలు మాట్లాడటం ఆయనకు ఒక అలవాటుగా మారింది. ఒక భూభాగాన్ని ఆక్రమించి దీర్ఘకాలం తమ అధీనంలో ఉంచుకున్నంతమాత్రాన అది ఆ దేశానికే చెందుతుందని తీర్పు చెప్పడానికి తనకున్న అర్హతలేమిటో ట్రంప్ ఆత్మావలోకనం చేసుకోవడం మంచిది.


**సూర్యసేన**

**దినపత్రికలో**
**అన్ని రకాల ప్రకటనలు**
**అడ్వర్టైజ్మెంట్స్ మరియు**
**వార్తల కోసం**

సంప్రదించండి: 9951241048


# సిరులొలికిస్తున్న సింగరేణి



కోలిండియా సహా దేశవ్యాప్తంగా ఉన్న ఇతర బొగ్గు ఉత్పత్తి సంస్థలు వేటిల్లో లేని విధంగా ఉద్యోగులకు ఏటేటా లాభాల్లో వాటా అందజేస్తున్న ఏకైక సంస్థ సింగరేణి. ఆర్థిక సంవత్సరం పూర్తి అయి దసరా సీజన్ వచ్చిందంటే సింగరేణి ప్రాంతంలో లాభాల బోనస్ ఒక హాట్ టాపిక్. రాష్ట్ర ప్రభుత్వం వాటా ప్రకటించగానే ఇక రాష్ట్రవ్యాప్తంగా అది చర్చనీయాంశం. లాభాల ప్రకటన వాటా నిర్ణయం అన్నింటికీ కీలకం ఉత్పత్తి లక్ష్యసాధన.ప్రతి సంవత్సరం లాగే గత ఆర్థిక సంవత్సరం 2024 –25 లోనూ లక్ష్యానికి చేరువగా ఉత్పత్తి, రవాణా సాధించింది. సింగరేణిలోనే 202324 గత ఆర్థిక సంవత్సరం రికార్డు స్థాయిలో లాభాలు ఆర్జించగా ఈసారి ప్రతికూల పరిస్థితుల్లోనూ సిఎండి సమర్థనాయకత్వం రాష్ట్రప్రభుత్వ సహకారంతో అంతకుమించి లాభాలు రానున్నట్లు అంచనా. అదే జరిగితే ఈసారి కూడా బొగ్గుబాయి ఉద్యోగులు భారీగా లాభాల బోనస్ పొందనున్నారు. 1889లో బ్రిటిష్%ెూ% నైజాం సర్కార్ సంయుక్తంగా దక్కన్ కంపెనీగా ప్రారంభమై 1920 డిసెంబర్‌లో సింగరేణి కాలరీస్ కంపెనీగా రూపాంతరం చెందింది. తెలంగాణ మాగానాల్లో పురుడు పోసుకొని తెలంగాణ చరిత్రలో ఒక భాగమై.. ఉద్యోగులకు కన్నతల్లి కంటే ఎక్కువగా గుర్తింపుపొందింది. తన 136 ఏళ్ల సుదీర్ఘ చరిత్రలో అనేక విజయాలు సాధిస్తూ రాష్ట్రంలోనే ఏకైక ప్రభుత్వరంగ సంస్థగా లాభాల్లో కొనసాగుతున్నది. సంస్థ ప్రారంభం నాటినుండి ఎన్నో లక్షల మందికి ఉపాధి కల్పించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నులు, డివిడెంట్లు, రాయల్టీల రూపకంగా ఆదాయాన్ని సమకూరుస్తూ అభివృద్ధికి వెన్నుదన్నుగా నిలుస్తుంది.కాలానుగుణంగా యాంత్రీకరణను సద్వినియోగ పరుచుకుంటూ నేటికీ ప్రత్యక్షంగా 40 వేల మందికి, పరోక్షంగా మరో 30 వేల మందికి పైగా ఉపాధి కల్పిస్తూ తెలంగాణ కొంగుబంగారంగా నిలుస్తున్నది సింగరేణి. కేవలం ఉపాధి కల్పించడం మాత్రమే కాదు ఏటేటా లాభాల వాటగా సింగరేణి ఆర్జిస్తున్న లాభాల్లో పెద్ద ఎత్తున ఉద్యోగులకు వాటా చెల్లిస్తూ వారి కుటుంబాలకు అండగా నిలుస్తూ రాష్ట్రవ్యాప్తంగా అందరి మన్ననలు పొందుతుంది. దివాలా స్థితినుంచి లాభాల్లోకి 1990 దశకంలో సింగరేణి మనగడకు సందిగ్ధ పరిస్థితులు నెలకొన్నాయి. రెండుసార్లు బిఐఎఫ్ఆర్ వరకు వెళ్లి దాదాపుగా సంస్థ మూసివేత పరిస్థితిలు నెలకొన్నాయి.

అప్పుడు కేంద్ర ప్రభుత్వం అప్పటి కేంద్ర మంత్రి, పెద్దపల్లి ఎంపీ 'కాకా' గడ్డం వెంకటస్వామి 1000 కోట్ల అప్పుగా అందించి సంస్థ నిలదొక్కుకునేందుకు అండగా నిలిచింది. అనతికాలంలోనే అప్పును వడ్డీతో సహా తిరిగి చెల్లించడమేకాక లాభాల్లోకి అడుగిడింది సింగరేణి.అయితే అప్పటి రాష్ట్ర సర్కారు అకారణ సమ్మెలతో సంస్థ మనుగడకే కష్టం, సంస్థకు లాభాలు వస్తే అందులో వాటా చెల్లిస్తామన్న ప్రకటనను సీరియస్‌గా తీసుకున్న సింగరేణి ఉద్యోగులు ఒక కుటుంబంగా శ్రమించి మూసివేతకు దగ్గరపడ్డ సంస్థను 1998– 1999 ఆర్థిక సంవత్సరానికి లాభాల్లోకి తీసుకొచ్చారు. దీంతో అప్పటి యూనియన్ నాయకులు రాష్ట్రప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఇచ్చిన మాట నిలుపుకోవాలని ఒత్తిడి చేయడంతో తొలిసారి 10% లాభాల బోనస్ 1999 నుంచి ప్రారంభమైంది. ఇక నాటినుంచి ఏటేటా లాభాలు ఆర్జిస్తూ ఉద్యోగులకు కంపెనీ లాభాల్లో రాష్ట్రప్రభుత్వం అంగీకారంతో వాటా శాతం పెంచుతూ ముందుకు సాగుతుంది సింగరేణి.


సిఎండిగా తొలి ఏడాది లక్ష్యం సాధన, ఉద్యోగులకు భారీగా లాభాల బోనస్ 2024 జనవరిలో అప్పటివరకు సంస్థ డైరెక్టర్‌గా కొనసాగుతున్న బలరాం నాయక్ (ఐఆర్ఎస్)ను సింగరేణి సిఎండిగా ఎంపిక చేసింది కాంగ్రెస్ సర్కార్. అప్పటికే డైరెక్టర్‌గా సంస్థ అభివృద్ధికి లక్ష్యసాధనకు తీవ్రంగా కృషిచేసిన బలరాం నాయక్ నాయకత్వంలో తొలి ఏడాదిలోనే సింగరేణి సంస్థ 2023 2024 ఆర్థిక సంవత్సరానికి ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడమే కాక భారీగా లాభాలను ఆర్జించింది. రూ. 4701 కోట్ల నికర లాభాలు ఆర్జించి అందులో రూ. 2289 కోట్లు సంస్థ విస్తరణకు పక్కకుపెట్టి మిగిలిన రూ. 2412 కోట్లలో 33% ఉద్యోగులకు రాష్ట్రప్రభుత్వ అంగీకారంతో లాభాల బోనస్ చెల్లించింది. 2023–2024 ఆర్థిక సంవత్సరం కేవలం మూడు నెలలు సిఎండిగా ఉన్నా ఉత్పత్తి లక్ష్యం 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధనలో కీలకంగా వ్యవహరించిన బలరాం నాయకత్వంలోని సింగరేణి సంస్థ 2024–2025 ఆర్థిక సంవత్సరానికి 72 మిలియన్ టన్నులను ఉత్పత్తి లక్ష్యంగా నిర్ణయించింది. కాగా వాతావరణ ప్రతికూల పరిస్థితులు ముఖ్యంగా భారీ వర్షాల కారణంగా సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి ప్రారంభంలో ఆటంకాలు ఎదురయ్యాయి. ఉత్పత్తి కీలకమైన ఓపెన్ కాస్ట్ గనుల్లో చాలారోజులు బొగ్గు ఉత్పత్తి నిలిచిపోవడం, సరైన వర్కింగ్ ప్లేస్‌లు లేకపోవడంతో కేవలం 69.01% మాత్రమే ఉత్పత్తిని సాధించింది. సత్ఫలితాలు ఇచ్చిన సిఎండి బలరాం క్షేత్రస్థాయి పర్యటనలు ఈసారి బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యసాధనలో నెలకొన్న ప్రతికూల పరిస్థితులను అధిగమించేందుకు ఆర్థిక సంవత్సరం చివరి దశలో సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ స్వయంగా రంగంలోకి దిగారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించారు. నేరుగా ఉద్యోగుల వద్దకే వెళ్లి వారి సాధకబాధకాలు అడిగి తెలుసుకొని ఉత్పత్తి లక్ష్యసాధన తద్వారా సంస్థ మనుగడపై అవగాహన కల్పించి వారిలో స్ఫూర్తి నింపారు.

ఆయన క్షేత్రస్థాయి పర్యటనల సత్ఫలితాల కారణంగానే సంస్థ టార్గెట్ 72 మిలియన్ టన్నుల ఉత్పత్తికి ఆమడ దూరంలో ఉండాల్సిన పరిస్థితి నుంచి 69.01 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తితో దాదాపుగా 96% ఉత్పత్తి సాధించిగలిగింది. బొగ్గు ఉత్పత్తిలో కొద్దిగా వెనుకబడ్డప్పటికీ ఈ ఆర్థిక సంవత్సరం లాభాలలో విషయంలో ఎలాంటి డోకా లేదు. గత ఆర్థిక సంవత్సరం రూ. 4701 కోట్లు లాభాలు రాగా, ఈసారి అంతకు మించి 5వేల కోట్ల పైనే సంస్థ లాభాలు ఆర్జించనున్నట్లు అందులో ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ సారి కూడా సింగరేణి ఉద్యోగులు భారీగా లాభాల వాటా పొందనున్నట్లు అంచనా. రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారంతో సింగరేణి విస్తరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సంపూర్ణ సహకారాలతో సింగరేణికి రావాల్సిన బకాయిలలో రూ. 1200 కోట్లు సాధించడమే కాకుండా సంస్థ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తున్నారు బలరాం నాయక్. 2016 లోనే నైనీ బ్లాకు వేలంలో దక్కించుకొని ప్రారంభానికి మీనమేషాలు లెక్కిస్తున్న దశలో స్వయంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి ఒడిశా ప్రభుత్వంతో చర్చలు జరిపి స్వల్పకాలంలోనే అన్ని రకాల అనుమతులతో ఇటీవలే ప్రారంభించారు. ఏటా కోటి టన్నుల ఉత్పత్తి లక్ష్యసాధనతో దాదాపుగా 38 ఏళ్లు నైనీ బ్లాక్ కొనసాగునుంది. సింగరేణి పరిధిలో ఇంకా 150 ఏళ్లకు సరిపడ బొగ్గు నిక్షేపాలు ఉండగా, రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో గోదావరి పరీవాహక ప్రాంతంలోని ఇతర బ్లాక్స్‌తో పాటు ఇతర రాష్ట్రాల్లో బొగ్గు బ్లాక్‌లు వేలంలో దక్కించుకొని సంస్థ విస్తరణకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

# మానవత్వానికి పట్టంగట్టిన మహనీయుడు

850 సంవత్సరాల క్రితమే ప్రజాస్వామ్య జ్యోతి ప్రగల్భింపజేసిన మహాత్ముడి కథ ఇది! అపూర్వ ప్రజాస్వామ్యవాది మహాత్మా బసవేశ్వరుడు, సమానత్వ జ్యోతిగా, సామాజిక న్యాయ గర్జనగా చరిత్ర పుటల్లో శాశ్వతంగా నిలిచిన సామాజిక విప్లవకారుడు, విశ్వగురు, మహా మానవతావాది, సంఘ సంస్కర్త. 12వ శతాబ్దంలో కుల, మత, వర్గ, వర్ణ వ్యవస్థలకు వ్యతిరేకంగా గళమెత్తి, స్త్రీ–పురుష అసమానతలను తొలగించడానికి కృషి చేసిన అభ్యుదయవాది. భారతదేశ మానవ హక్కుల చరిత్రలో తొలిపేజీని రాసిన గొప్ప మహనీయుడు, మానవ కల్యాణం కోసం స్వతంత్ర సమాలోచనలు చేసిన మొదటి వ్యక్తి, మూఢాచారాలను ధిక్కరించిన ధీరుడు, అనుభవ మంటపం ద్వారా ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిన మార్గదర్శకుడు. 'దేహమే దేవాలయం,' 'చేసే పనే దైవం' వంటి సందేశాలతో మానవతా విలువలను ప్రపంచానికి ప్రసాదించారు. కుల, మత, లింగ, వర్గ భేదాలతో కూడిన సమాజంలో అసమానతలను సవాలు చేస్తూ, dependents: 1, ఆయన రగిలించిన సామాజిక సంస్కరణ జ్యోతి నేటికీ స్ఫూర్తినిస్తోంది.

1134లో కర్ణాటకలోని బాగవాడి గ్రామంలో శైవ బ్రాహ్మణ కుటుంబంలో మాదిరాజు, మాదాంబిక దంపతులకు జన్మించిన బసవన్న బాల్యంలోనే మూఢాచారాలను ప్రశ్నించాడు. ఎనిమిదో ఏట ఉపనయనం చేయాలన్న తండ్రి మాటను తిరస్కరించి, అక్క నాగాంబిక వద్ద గురుకులంలో వేద శాస్త్రాలు, పురాణాలు, సాహిత్యం, గణితం, సంగీతం వంటి విద్యలలో ప్రావీణ్యం సంపాదించాడు. బిజ్జల చక్రవర్తి కొలువులో చేరి, మేనమామ బలదేవర కుమార్తెను వివాహమాడి, ప్రధానమంత్రి పదవికి ఎదిగాడు. నీతి, నిబద్ధత, సమాజసేవల ద్వారా ధర్మ పరిపాలనను ముందుకు నడిపించాడు. 12వ శతాబ్దంలో బసవన్న స్థాపించిన అనుభవ మంటపం ప్రపంచ చరిత్రలో మొట్టమొదటి ప్రజాస్వామ్య వేదికగా నిలిచింది. కుల, మత, లింగ, వర్గ భేదాలకు అతీతంగా, స్త్రీలు, దళితులు సమానంగా చర్చల్లో పాల్గొన్నారు. 'ప్రతి మనిషి ఒక ఓటు' సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టారు. మహిళలు వేదాలు బోధించి, నిర్ణయ ప్రక్రియలో కీలక పాత్ర పోషించారు. ఇష్టలింగ ధారణ ద్వారా ఆధ్యాత్మిక సమానత్వాన్ని నెలకొల్పారు. అస్పృశ్యతను సవాలు చేసిన ఈ వేదిక నేటి పార్లమెంట్‌లకు స్ఫూర్తిగా నిలుస్తుంది. బసవేశ్వరుడు స్థాపించిన లింగాయత ధర్మం సమానత్వం, న్యాయానికి ప్రతీక. 'శ్రమే పూజ, కాయకమే కైలాసం' సిద్ధాంతంతో బాల్య వివాహాలు, సతీసహగమనం, నరబలి, పశుబలి వంటి మూఢాచారాలను నిర్మూలించారు. ఇష్టలింగ ధారణ ద్వారా ప్రతి భక్తుని స్వాతంత్ర్యాన్ని, కులాంతర వివాహాలను, దళితుల ఆలయ ప్రవేశాన్ని ప్రోత్సహించారు.



'పుట్టుకతో కాదు, కర్మతో గొప్పతనం' అంటూసమానత్వాన్ని బలపరిచారు. నిరాకార శివుడే సర్వేశ్వరుడని, శివతత్వ ప్రచారంతో లింగాయత ధర్మానికి బీజం వేశారు. శాఖాహారాన్ని స్వీకరించి, సహజ శివయోగాన్ని ప్రసరింపజేశారు.

బసవేశ్వరుడు 64 లక్షలకు పైగా వచనాలు రాసినప్పటికీ, కొన్ని వేలు మాత్రమే లభ్యమవుతున్నాయి. 'కాయకమే కైలాసం', 'జ్ఞానమే గురువు' వంటి వచనాలు కుల వ్యవస్థను ఛేదించి, ప్రేమ, సమానత్వం, న్యాయ విలువలను వ్యాప్తి చేశాయి. ఈ వచనాలు మానవతా మార్గాన్ని చూపాయి, సమాజాన్ని సరిదిద్దాయి, ధర్మం అంటే నిజాయితీ అని బోధించాయి. అన్ని భాషలలో అనువదించి, ఈ వచనాలను నేటి తరానికి అందించాలి. తెలంగాణ ప్రభుత్వం బసవ జయంతిని అధికారికంగా జరుపుతూ, ట్యాంక్ బండ్‌పై విగ్రహం స్థాపించి, వీరశైవ లింగాయత కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు వీరశైవ లింగాయతుల సర్వతోముఖ అభివృద్ధి కోసం కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి, యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. బసవ చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చడం, బీసీ జాబితాలో వీరశైవ లింగాయతులను చేర్చడం కాంగ్రెస్ ప్రభుత్వ ఘనత. భారత ప్రభుత్వం పార్లమెంట్ ప్రాంగణంలో బసవేశ్వరుని విగ్రహాన్ని, 2006లో 5, 100 రూపాయల నాణాలను విడుదల చేసింది. డాక్టర్ నీరజపాటిల్ కృషితో లండన్‌లో ప్రధాని మోడీ గారి చేతుల మీదుగా విగ్రహం ఆవిష్కరించబడింది.

సూర్యసేన

గురువారం, మే 1, 2025

# ఘనంగా బసవేశ్వరుడి జయంతి



**సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 30 (సూర్యసేన) :** సమాజంలో కుల,వర్ణ లింగ వివక్షతకు వ్యతిరేకంగా ఉద్యమించిన అభ్యుదయ వాది, సామాజిక తత్వవేత్త లింగాయత్ విభాగానికి స్థాపక సాధువుగా, గొప్ప సంఘసంస్కర్త అని వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం జిల్లా అధ్యక్షుడు వల్లెం శేఖర్, గౌరవాధ్యక్షులు వల్లెం ఉ మామహేశ్వరరావు అన్నారు. జిల్లా కేంద్రంలో శంకర్ విలాస్ సెంటర్ వద్ద 892 బసవేశ్వర జయంతిని పురస్కరించుకొని బుధవారం ఆయన చిత్రపటానికి వీరశైవ లింగాయత్ బలిజ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వగురు మహాత్మ బసవేశ్వరునిగా 12 శతాబ్దంలో హిందూ కన్నడ కవిగా, తత్వవేత్తగా సమాజంలో మార్పులు తీసుకురావడానికి ఎంతో కృషి చేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సంకురిశెట్టి పరమేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సూర సోమేశ్వరి, జిల్లా ఉపాధ్యక్షురాలు తొగరు ఉ ప్పమ్మ, నల్లగొండ జిల్లా గౌరవాధ్యక్షుడు ఏడకుల కోటయ్య, జిల్లా మీడియా ఇంఛార్జీ బత్తుల మల్లికార్జున్, పి ఆర్ టి యు మండల అధ్యక్షులు వల్లెం శంకర్ ప్రసాద్,వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ షాపింగ్ మాల్లో షీ టీమ్స్ అవగాహన



**సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 30 (సూర్యసేన) :** సీఎంఆర్ షాపింగ్ మాల్ సూర్యాపేట షీ టీమ్స్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. మహిళా రక్షణ చట్టాలు, మహిళల పట్ల వేధింపులపై పిర్యాదు, డయల్ 100, సైబర్ మోసాల నుండి రక్షణ, బాల్య వివాహాలు, లింగ నిర్ధారణ, మూఢనమ్మకాలు, సత్ప్రవర్తన తో పిల్లల పెంపకం మొదలగు అంశాలపై షాపింగ్ మాల్ మహిళా వర్కర్స్ కి అవగాహన కల్పించడం జరిగినది. సందర్భంగా షీ టీమ్స్ ఇన్చార్జి మహిళా ఎస్సై నీలిమ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా మహిళల రక్షణ పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉద్యోగం చేసే చోట మహిళలను గౌరవించాలని అన్నారు. ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే పోలీస్ వారికి ఫిర్యాదు చేయాలని అన్నారు, సాంకేతికత పెరగడం వల్ల అదే స్థాయిలో సైబర్ మోసాలు మొబైల్ ఫోన్లకు వచ్చే లింకులు మెసేజ్లు అవగాహన లేకుండా అపరిచితులు తెలపడం బ్యాంక్ అకౌంట్ వివరాలు వ్యక్తిగత వివరాలు అపరిచితులు తెలపడం వల్ల సైబర్ మోసాలు జరుగుతున్నాయని అన్నారు. సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 కి పిర్యాదు చేయాలని కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

**- పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు**

**- కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం రసాభాస**

**- ఎమ్మెల్యే మందుల సామేల్ డౌన్ డౌన్ అంటూ కార్యకర్తలు నినాదాలు**

**- టీపీసీసీ పరిశీలకులు, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**








**సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 30 (సూర్య సేన) :** గత పదేళ్ల బిఆర్ఎస్ పార్టీ పాలనలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అనేక కష్టనష్టాలు అనుభవించి, కేసులు భరించారని అటువంటి వారికి పార్టీలో ప్రాధాన్యత ఇస్తుందని టీపీసీసీ పరిశీలకులు, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. బుధవారం పార్టీ జిల్లా విస్తృ తస్థాయి సమావేశాన్ని జిల్లాకేంద్రంలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాప్రతినిధులుగా ప్రజల ఆశీర్వాదంతో గెలవడం ఖాయమన్నారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ పథకాలు ప్రజల అభివృద్ధికి ఎంత గానో దోహపడుతున్నాయన్నారు. డీసీసీ అధ్యక్షుడు, రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్నయాదవ్ మాట్లాడుతూ నేటి కార్యకర్తలే రేపు కాబోయే నాయకులని, నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని ప్రతీ ఒక్కరికి పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల సమస్యలను అధిష్టానం గమనిస్తుందన్నారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందన్నారు.

**కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం రసాభాసగా**

**– ఎమ్మెల్యే మందుల సామేల్ డౌన్ డౌన్ అంటూ కార్యకర్తలు నినాదాలు**

కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం రసాభాసగా మారింది. ముఖ్యంగా తుంగతుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే సామేల్ డౌన్ డౌన్ అంటూ కార్యకర్తలు నినదించారు. అనర్హులకు, బీఆర్ఎస్ నుంచి వచ్చిన నాయకులకే ఇళ్లు కేటాయించారని ఆరోపిస్తు నిరసన వ్యక్తం చేశారు. కార్యకర్తలంతా స్టేజీ వద్దకు వచ్చే ప్రయత్నం చేయగా నాయకులు అడ్డుకొని సర్దిచెప్పారు. అనంతరం ఎమ్మెల్యే సామేల్ మాట్లాడుతూ అనర్హులకు, బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎక్కడా కూడా ఇల్లు కేటాయించ లేదన్నారు. దీంతో కార్యకర్తలు శాంతించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి, నాయకులు చకిలం రాజేశ్వ రావు, తండు శ్రీనివాస్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, అంజన్అలీ, మాజీ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్, తిరుమలప్రగడ అనురాధ, గోదాల రంగారెడ్డి, అబ్దుల్ రహీం, పూర రామూర్తి యాదవ్, బైరు శైలేందరౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మిల్లర్లు ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలి

**– జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు**



**సూర్యాపేట / మునగాల, ఏప్రిల్ 30 (సూర్య సేన):** మిల్లర్లు ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. బుధవారం సూర్యాపేటలోని నవరత్న రైస్ ఇండస్ట్రీస్, మునగాల లోని నాగార్జున రైస్ ఇండస్ట్రీస్ బాలాజీ రైస్ ఇండస్ట్రీస్ లను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కువ మొత్తంలో లారీలు వస్తున్నందున ఎక్కువమంది హమాలీలను ఏర్పాటు చేసుకొని వెంటనే దిగుమతి చేసుకునేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలని మిల్లర్లకు సూచించారు. ఆకస్మిక వర్షాలు పడుతున్నందున లారీలలో ధాన్యం ఉంటే తడుస్తాయి కాబట్టి మిల్లులకు వచ్చిన ధాన్యమును గోదాములలో దిగిన చేసుకోవాలని ఈ సందర్భంగా అదనపు సూచించారు.



# 36 సంవత్సరాలు పోలీసు శాఖలో సేవలు అందించడం అభినందనీయం




**–జిల్లా ఎస్పీ కే. నరసింహ ఐపిఎస్.**

**సూర్యాపేట క్రైమ్, ఏప్రిల్ 30 (సూర్య సేన) :** సూర్యాపేట జిల్లా పోలీసు శాఖలో ఏఎస్ఐ పని చేస్తున్న సురేంద్రబాబు బుధవారం ఉ ద్యోగవిరమణ పొందినారు. ఈ సందర్భంగా సురేంద్రబాబు, కుటుంబ సభ్యుల, స్నేహితుల సమక్షంలో జిల్లా పోలీస్ కార్యలయంలో ఎస్పి కె.నరసింహ ఐపిఎస్ ఘనంగా సన్మానించారు, ఉద్యోగ విరమణ శు భాకాంక్షలు తెలియజేశారు. పోలీసు డిపార్ట్మెంట్ నందు 36 సం.రాల పాటు సుదీర్ఘకాలం సేవలు అందించడం గొప్పవిషయం అని, అభినందనీయమని వారి సేవలను ఎస్పి అభినందించారు, క్లిష్టమైన పోలీసు ఉద్యోగ విధుల నిర్వహణలో గృహిణిగా భర్తకు సహాయ సహకారాలు అందించడంలో భార్య సేవలు విలువైనవి అన్నారు. ఇంటిని, పిల్లలను ప్రయోజకులను చేయడంలో బార్య పాత్ర కీలమైనది అన్నారు. సురేంద్ర బాబు కానిస్టేబుల్ గా ఉద్యోగంలో చేరి ఏఎస్ఐ వరకు ప్రమోషన్ పొందారు, పిల్లలకు ప్రయోజకులను చేశారు పెద్ద కొడుకును ఐఆర్ఎస్ అధికారి, చిన్న కొడుకును గ్రూప్–%×% అధికారి ని చేశారు అన్నారు. జీవిత ప్రయాణంలో సంపూర్ణ సంతోషకరమైన ఉన్నత కుటుంబాన్ని ఏర్పాటు చేసుకున్నారు అని కొనియాడారు. పిల్లలు ప్రతి ఒక్కరూ తల్లిదండ్రుల కలను సాకారం చేయాలి, వారికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ ఉద్యోవిరమణ అనంతరము వారి కుటుంబ సభ్యుల అందరితో సుఖ సంతోషలతో గడపాలని అని, ప్రజా సేవలో పాల్గొనాలని కోరుకుంటున్నామని తెలిపినారు. అధికారులు, తోటి ఉద్యోగులు, స్నేహితులు బంధువులు మాట్లాడుతూ విధులలో అంకితభావంతో, బాధ్యతతో పని చేసేవారనీ, కష్టపడే తత్వం కలవారని, అధికారులకు, క్రిందిస్తాయి సిబ్బందితో కలుపుకుని పోయేవారని తెలిపినారు.. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్ఐ మాట్లాడుతూ తోటి ఉద్యోగుల, ఉ న్నతాధికారుల సహకారంతో, కుటుంబ సభ్యులు, స్నేహితుల సహకారంతో విలువైన పోలీస్ సేవలను అందించానని బావోద్యోగానికి గురైయ్యారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ అదనపు ఎస్పి నాగేశ్వరరావు, సూర్యాపేట డివిజన్ డీఎస్పీ పార్థసారథి, ఏఆర్డిఎస్పి నరసింహ చారి, ఏవో మంజు భార్గవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ హరిబాబు, పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, రిటైర్డ్ పోలీస్ అధికారుల సంఘం వారు కృష్ణారెడ్డి, రంగా రెడ్డి కుటుంభం సభ్యులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో న్యూవిజన్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



**సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 30 (సూర్యసేన) :** బుధవారం వెలువడిన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచినట్లు జిల్లా కేంద్రంలోని న్యూవిజన్ హైస్కూల్ కరస్పాండెంట్ ఆర్ ప్రకాశ్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఎ.సుకృతా రెడ్డి తెలిపారు. 600 మార్కులకు గాను ఎండి.యాస్మిన్ 579 మార్కులు, ఎండి.అలియా 576 మార్కులు, ఎన్.సాయి చరణ్ రెడ్డి 555 మార్కులు, పి.దీక్షిత 555 మార్కులను సాధించినట్లు తెలిపారు. ఉ త్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, ఈ ఫలితాల సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. పది ఫలితాల్లో జి ఆర్ వివేక వాణి హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం పదో తరగతి పరీక్షా ఫలితాల్లో నునావత్ మల్లీశ్వరి 600కు గాను558మార్కులు, ఎండి నమీరానాజ్ 551, మెహ్రూన్ మీర్జా 530, జి, సాన్విక 529, కె, వైష్ణవి 528, జె, గౌతమి 518, సిహెచ్, కీర్తి 514, పి, ప్రణయ్ 507, టి శ్రీనివాసరావు 507, జె, శ్రీకాంత్ 506 మార్కులను సాధించినట్లు జి ఆర్ వివేక వాణి హై స్కూల్ కరస్పాండెంట్



సంతోష్ శర్మ బుధవారం తెలిపారు. మొత్తం 27 మంది విద్యార్థులలో పదిమంది 500 మార్కులకు పైగా, 11 మంది 400 మార్కులకు పైగా, అత్యుత్త ప్రతిభను కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులను ఉపాధ్యాయులు, విద్యార్థుల, తల్లిదండ్రులు పాల్గొని అభినందించారు.

# పదవ తరగతి ఫలితాల్లో జయ విద్యార్థుల విజయకేతనం



**సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 30 (సూర్య సేన) :** బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు విజయకేతనం ఎగరవేసి, అత్యుత్తమ ప్రతిభను కనబరిచినట్లు జిల్లా కేంద్రంలోని జయ పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించి మాట్లాడారు. 600 మార్కులకు గాను 580కి పైగా మార్కులను 15 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. వి.హాసిని 587, కె.శ్రేష్ట 587, ఎం.అనన్య 587, ఎం.శ్రీదేవి 587, ఎన్.దీక్షిత 587, కె.శరణ్య 586, ఎన్.లోకేష్ 585, ఏ.సాయిచర్విత 584, ఎం.శ్రీజ 584, బి.చాణక్య 583, వి.హర్షవర్ధని 583, పి.రేవంత్ రెడ్డి 580, ఎస్.మన్విత 580, ఎం.ప్రగతి 580, ఏ.వేద 580 మార్కులను సాధించినట్లు తెలిపారు.

ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను, ఈ ఫలితాల సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులను అభినందించిన వారిలో పాఠశాల డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులున్నారు.

# ఇమాంపేట మోడల్ స్కూల్ పదవ తరగతిలో ప్రతిభ చాటిన విద్యార్థులు

**సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 30 (సూర్య సేన) :** బుధవారం ప్రకటించిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఇమాంపేట మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారని ప్రిన్సిపాల్ బీస్ రమేష్ తెలిపారు. పాఠశాలకు చెందిన ఎం రితిక రెడ్డి 600 మార్కులకు గాను 586 జై .ప్రవీణ్. 578 సిహెచ్ .ఈశ్వర్– 578 ఏ .శ్రీధర్.577 పి.శ్రీ హర్షిత. 576 ఏ.సాయి మాధురి 575 మార్కులు సాధించి జిల్లాలోని ప్రతిభ కనబరిచారని తెలిపారు.545 మార్కులు వచ్చిన విద్యార్థులు 15 మంది. 500 మార్కులు వచ్చిన విద్యార్థులు 28 మంది ఉన్నారని తెలిపారు. మొత్తం పరీక్ష రాసిన విద్యార్థులు 99 మంది కాగా అందులో పాసైన విద్యార్థులు 98 మంది ఉన్నారని తెలిపారు. పాఠశాలలో 99 శాతం పాస్ పర్సంటేజ్ తో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ రమేష్ ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.




# ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు

**- వివాదాస్పద భూమి పట్టా విషయంలో విచారణ అధికారిగా అదనపు కలెక్టర్ నియామకం**

**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**




**సూర్యాపేట, ఏప్రిల్ 30 (సూర్యసేన) :** ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించిన ఆట్టి ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకో భడతాయని, ఇటువంటి విషయాలో ఎవరిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఉద్యోగులందరు ప్రభుత్వ నియమ నిభందనలకు లోబడి పని చెయ్యాలని సూచించారు. ఆత్మకూరు (ఎస్) మండలం నెమ్మికల్ లో వివాదాస్పద భూమి పట్టా విషయమై విచారణ అధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబును నియమించినట్లు తెలిపారు. వివాదాస్పద భూమి పట్టా విషయం, మండల తహసిల్దార్ కార్యాలయంలో ఉద్యోగుల పనితీరుపై విచారణ నిర్వహించి పూర్తి నివేదికను తక్షణమే అందించాలని కలెక్టర్ తెజస్ ఆదేశించారు.

# త్వరలోనే చైనాతో మంచి డీల్...




**ముంబై ఏప్రిల్, 30 (సూర్యసేన ప్రతినిధి):** అమెరికా ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్‌పై డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు చైనాతోనూ సానుకూల చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. ట్రంప్ టారిఫ్ విధానాలపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన జెరోమ్ పావెల్‌ను పరోక్షంగా హెచ్చరించారు. పావెల్ తొలగింపు త్వరగా జరగకూడదని భావిస్తున్నట్లు ట్రంప్ పేర్కొనడమే ఇందుకు నిదర్శనం. ఇతర సెంట్రల్ బ్యాంకులు వడ్డీరేట్లను తగ్గిస్తున్నప్పటికీ తాను అనుకున్న విధంగా యుఎస్ ఫెడ్ వేగంగా రేట్లను తగ్గించడం లేదని గురువారం పేర్కొన్నారు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ (ఇసిబి) ఎప్పుడో రేట్లు తగ్గించిందన్నారు. ఇకనైనా పావెల్ రేట్ల కోత చేపట్టాలన్నారు. 2026 చివరి వరకు పావెల్ పదవీ కాలం ఉంది. ఆయనను 2017లో ట్రంప్ నియమించారు. తర్వాత 2022లో పావెల్ పదవీకాలాన్ని బైడెన్ నాలుగేళ్ల పాటు పొడగించారు. ట్రంప్ వాణిజ్య విధానాలతో అమెరికాకు తీవ్ర పరిణామాలు తప్పవని జోరోమ్ పావెల్ ఇంతక్రితం రోజు అన్నారు. తమ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అవలంభిస్తోన్న అధిక టారిఫ్‌ల విధానంతో అమెరికాకు తీవ్ర ముప్పేనని అన్నారు. ట్రంప్ యంత్రాంగం ఇప్పటి వరకూ ప్రకటించిన సుంకాలు ఊహించిన దానికంటే ఎక్కువగా ఉన్నాయన్నారు. ట్రంప్ పాలనలో విధానపరమైన మార్పులు తమ కేంద్ర బ్యాంక్‌ను ముంచేశాయని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. టారిఫ్‌ల వల్ల నెలకొన్న అనిశ్చితి ఆర్థిక వ్యవస్థకు శాశ్వత నష్టాన్ని కలిగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తీవ్ర అనిశ్చితి పరిస్థితుల నేపథ్యంలో అమెరికా ఆర్థిక వ్యవస్థ మందగమనంలోకి అడుగుపెట్టొచ్చని పావెల్ అన్నారు. పావెల్ వ్యాఖ్యలను జీర్ణించుకోలేని ట్రంప్ పరోక్షంగా తీవ్ర హెచ్చరికలు చేయడం గమనార్హం.

# బంగారం అమ్మకాల్లో రెండో ముంబై...



**ముంబై ఏప్రిల్, 30 (సూర్యసేన ప్రతినిధి):** ప్రొద్దుటూరు బంగారం వ్యాపారానికి 150ఏళ్ల చరిత్ర ఉంది. మొదట 20 మంది స్థానికులు ఈ బంగారం వ్యాపారాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత వ్యాపారులతో పాటు స్వర్ణకారుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతూ వచ్చింది. బంగారు ఆభరణాలు తయారు చేయడంలో ఇక్కడి స్వర్ణకారులు మంచి నైపుణ్యం సంపాదించుకున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాదు... కర్ణాటక, తమిళనాడు నుంచి కూడా బంగారు కొనుగోళ్ల కోసం ఇక్కడికి వస్తుంటారు. ప్రొద్దుటూరు బంగారం వ్యాపారానికి 150ఏళ్ల చరిత్ర ఉంది. మొదట 20 మంది స్థానికులు ఈ బంగారం వ్యాపారాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత వ్యాపారులతో పాటు స్వర్ణకారుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతూ వచ్చింది. బంగారు ఆభరణాలు తయారు చేయడంలో ఇక్కడి స్వర్ణకారులు మంచి నైపుణ్యం సంపాదించుకున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాదు%ొ% కర్ణాటక, తమిళనాడు నుంచి కూడా బంగారు కొనుగోళ్ల కోసం ఇక్కడికి వస్తుంటారు. 1960లో అప్పటి జనతా ప్రభుత్వం గోల్డ్ కంట్రోల్ యాక్ట్‌ను తీసుకొచ్చింది. ఈ యాక్ట్ ప్రకారం దేశంలో లైసెన్సు లేకుండా ఏ ఒక్కరూ బంగారు దుకాణాలు నిర్వహించకూడదు. రాయలసీమలోని కడపతో పాటు చిత్తూరు, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో కూడా బంగారు దుకాణాలు నిర్వహించుకునేవారు. వీరంతా లైసెన్సు లేకుండా వ్యాపారాలు చేసేవారు. కానీ ఒక్క ప్రొద్దుటూరులో మాత్రం అప్పట్లోనే లైసెన్సు కలిగిన దుకాణాలు ఉండేవి. దీంతో రాయలసీమలోని ఇతర ప్రాంత వ్యాపారులు ప్రొద్దుటూరుపై ఆధారపడేవారు. ఇక్కడి నుంచి బంగారు కొనుగోలు చేసి వారి ప్రాంతాల్లో విక్రయించేవారు. నాటి భారత ప్రభుత్వం బంగారాన్ని టెండర్ల ద్వారా విక్రయించేది. ఆ టెండర్లలో పాల్గొన్న ప్రొద్దుటూరు వర్తకులు 90 శాతం బంగారాన్ని దక్కించుకునేవారు. పెద్ద మొత్తంలో బంగారాన్ని దక్కించుకోవడంతో దేశమంతా ప్రొద్దుటూరు వైపు చూసింది. ఆ రోజు నుంచి రెండో ముంబైగా, పసిడిపురిగా ప్రొద్దుటూరును పిలుస్తారు. ప్రొద్దుటూరు బంగారు వ్యాపారం తెలుగు రాష్ట్రాల్లోనే పెద్ద పరిశ్రమగా వెలుగొందుతోంది. ఒకప్పుడు మెయిన్‌బజార్‌లో మాత్రమే దుకాణాలు ఉండగా ప్రస్తుతం 10 వీధులకు దుకాణాలు, వర్క్ షాపులు విస్తరించాయి. సుమారు 1600కు పైగా బంగారు విక్రయించే దుకాణాలు, 1500కు పైగా వర్క్ షాపులు ఉన్నాయి. 5వేల మంది స్వర్ణకారులు ఈ రంగంపై ఆధార పడి జీవిస్తున్నారు. ముంబై, బెంగళూరు, చెన్నై మహానగరాలకు దీటుగా ఇక్కడ పసిడి విక్రయాలు జరుగుతున్నాయి. వీరంతా లైసెన్సు లేకుండా వ్యాపారాలు చేసేవారు. కానీ ఒక్క ప్రొద్దుటూరులో మాత్రం అప్పట్లోనే లైసెన్సు కలిగిన దుకాణాలు ఉండేవి. దీంతో రాయలసీమలోని ఇతర ప్రాంత వ్యాపారులు ప్రొద్దుటూరుపై ఆధారపడేవారు. ఇక్కడి నుంచి బంగారు కొనుగోలు చేసి వారి ప్రాంతాల్లో విక్రయించేవారు.కేవలం నాణ్యతను మాత్రమే నమ్ముకున్నారు ఇక్కడి వ్యాపారస్తులు. ప్రొద్దుటూరుతో పాటు రాయలసీమ, నెల్లూరు జిల్లాలకు చెందిన స్వర్ణకారులు ఇక్కడ పని చేస్తున్నారు. మిషనరీ అందుబాటులో లేని రోజుల్లో ఇక్కడి స్వర్ణకారులు చేసిన ఆభరణాలకు మంచి గుర్తింపు ఉండేది. బెంగాల్ రాష్ట్రానికి చెందిన స్వర్ణకారులు అత్యధికంగా ప్రొద్దుటూరులో పని చేస్తున్నారు. కోరిన డిజైన్లలో నగలు తయారు చేయడంలో ఇక్కడి స్వర్ణకారులు సిద్ధహస్తులు. వివాహ ముహూర్తాలు, పండుగలు, అక్షయ తృతీయ రోజున ప్రొద్దుటూరు గోల్డ్ మార్కెట్ నూతన శోభను సంతరించుకుంటుంది. ఆన్‌లైన్‌ధరల ప్రకారం బంగారు విక్రయాలు నిర్వహిస్తారు. దీంతో ఏ షాపునకు వెళ్లినా ఒకటే ధర ఉంటుంది. అందువల్ల ప్రొద్దుటూరు బంగారాన్ని అందరూ ఇష్టపడతారు. దీంతో ప్రొద్దుటూరు ఫుల్ ఫేమస్ అయ్యింది. పసిడిపురిగా పేరుగాంచింది. తెలుగు రాష్ట్రాల నుంచే కాదు%ొ% కర్ణాటక, తమిళనాడు నుంచి కూడా బంగారు కొనుగోళ్ల కోసం ఇక్కడికి వస్తుంటారు. 1960లో అప్పటి జనతా ప్రభుత్వం గోల్డ్ కంట్రోల్ యాక్ట్‌ను తీసుకొచ్చింది. ఈ యాక్ట్ ప్రకారం దేశంలో లైసెన్సు లేకుండా ఏ ఒక్కరూ బంగారు దుకాణాలు నిర్వహించకూడదు. రాయలసీమలోని కడపతో పాటు చిత్తూరు, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో కూడా బంగారు దుకాణాలు నిర్వహించుకునేవారు.

# లావాదేవీల్లో జాగ్రత్తలు తప్పనిసరి.. పరిమితి దాటితే పన్ను బాదుడు షురూ..!



**ముంబై ఏప్రిల్, 30 (సూర్యసేన ప్రతినిధి):** దేశవ్యాప్తంగా డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్నాయంటే ప్రజలు తమ ఆర్థిక నిర్వహణ కోసం పొదుపు బ్యాంకు ఖాతాలను ఎక్కువగా వినియోగిస్తున్నారని అర్థం. అయితే ఆ ఖాతాలకు ఆర్థిక పరిమితి ఉందని అది దాటితే ఆదాయపు పన్ను శాఖ నోటీసులు ఇస్తుందనే విషయం చాలా మందికి తెలియదు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్దేశించిన నిబంధనల ప్రకారం ప్రజలు ఒక ఆర్థిక సంవత్సరంలో తమ పొదుపు ఖాతాలో రూ. 10 లక్షల వరకు నగదు జమ చేయడానికి అనుమతి ఉంటుంది. అయితే ఈ పరిమితిని మించిపోవడం వల్ల ఆటోమెటిక్‌గా పన్ను విధించరు. అయితే ఆదాయపు పన్ను శాఖ అధికారులు మాత్రం నోటీసులు ఇస్తారు. వార్షిక సమాచార రిటర్న్ (ఏఐఆర్) ఫ్రేమ్‌వర్క్ కింద బ్యాంకులు అధిక విలువ కలిగిన నగదు లావాదేవీలను ఆదాయపు పన్ను శాఖకు నివేదించాల్సి ఉంటుంది. మీ డిపాజిట్లు రూ. 10 లక్షల పరిమితిని దాటితే ఆ నిధుల మూలాన్ని మీరు వివరించాల్సి ఉంటుంది. మూలాన్ని అధికారులకు నివేదించడంతో ఇబ్బందులు ఎదురైతే ఆ మొత్తంపై 60 శాతం వరకు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుత బ్యాంకుల్లో రూ. 50,000 వరకు నగదు డిపాజిట్ల కోసం మీరు మీ పాన్ కార్డును చూపించాల్సిన అవసరం లేదు. ఆ మొత్తాన్ని మించిన ఏదైనా లావాదేవీ చేయాలంటే కచ్చితంగా పాన్ వివరాలను అందించాల్సి ఉంటుంది. అలాగే ప్రజలు స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు లేదా డిజిటల్ కెమెరాలు వంటి అధిక-విలువ కొనుగోళ్లకు రసీదులు, ఇన్‌వాయిస్‌లను నిర్వహించడం కూడా చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. ఆదాయపు పన్ను అంచనాల సమయంలో ఈ రికార్డులు కీలకమైన డాక్యుమెంటేషన్‌గా ఉపయోగపడతాయి. ప్రత్యేకించి అలాంటి వస్తువుల విలువ మీరు నివేదించిన ఆదాయానికి అసమానంగా కనిపించినప్పుడు. మీ పొదుపు ఖాతాలో డబ్బు ఉంచుకోవడం పూర్తిగా చట్టబద్ధమైనదే అయినప్పటికీ నియంత్రణా సరిహద్దుల్లోనే ఉండటం చాలా ముఖ్యం. ఆదాయ పత్రాలకు మద్దతు లేకుండా అకస్మాత్తుగా పెద్ద మొత్తాలు రావడం వల్ల సమస్యలు తలెత్తవచ్చు. సురక్షితంగా ఉండటానికి ఆదాయ వనరుల స్పష్టమైన వివరాలను మీ వద్ద ఉంచుకోవాలి. ఈ నిబంధన వల్ల లెక్కించని సంపదను పర్యవేక్షించడానికి, అలాగే బ్యాంకింగ్ మార్గాల ద్వారా సంభావ్య మనీలాండరింగ్‌ను అరికట్టడానికి వీలు అవుతుంది.

# ఎస్ఎస్సి ఫలితాల్లో జడ్పీహెచ్ రాజుపేట విద్యార్థుల విజయం



**మంగపేట, ఏప్రిల్ 30 (సూర్య సేన) :** మంగపేట మండలం రాజపేట జడ్పీహెచ్‌ఎస్ హై స్కూల్ లో బుధవారం విడుదలైన పదవ తరగతి రిజల్ట్ లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో రావడం జరిగింది. ప్రథమ స్థానం: కే గాయత్రి లక్ష్మి 522 ద్వితీయ స్థానం: సనుగొండ నందిని 519 తృతీయ స్థానం, బట్ట విద్య శ్రీ 518 మార్కులు సాధించారు రాజుపేట హై స్కూల్ పాఠశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించినందుకు పాఠశాల యజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థులు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ అభినందించారు. మొత్తం మన పాఠశాలలో 52 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 42 మంది విద్యార్థులు పాస్ అయ్యారు అంటే 94% విద్యార్థులు విజయం సాధించారు అని ఉపాధ్యాయులు హర్ష అర్థం చేశారు అదేవిధంగా విద్యార్థులందరూ కూడా మంచి చదువుకొని మన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరడం జరిగింది.



# 42 ఏళ్ల సమస్యకు పరిష్కారం

**- ఎస్‌ఎల్బిసి కాలువ కు సిమెంట్ కాంక్రీట్ లైనింగ్ కు రూ. 442 కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ**

**- సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి నల్లగొండ జిల్లా ప్రజల పక్షాన కృతజ్ఞతలు**

**- ఆర్ & బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**హైదరాబాద్, ఏప్రిల్ 30 (సూర్య సేన) :** సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలు తరుపున హృదయ పూర్వక కృతజ్ఞతలు ఆర్ %ు% బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బుధవారం తెలియజేశారు. ఎలిమినెటి మాధవరెడ్డి ఎస్‌ఎల్బిసి కాలువ కు సిమెంట్ కాంక్రీట్ లైనింగ్ కు రూ. 442 కోట్లు కేటాయిస్తూ పరిపాలన ఉత్తర్వులు ఇస్తూ జీవో జారీ చేసిన ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జ ఈ కాల్వ 1983 లో 42 ఏళ్ల క్రితం నిర్మించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా లో 2.20 లక్షల ఎకరాలకు సాగునీరు, 516 గ్రామాలకు తాగునీరు సరఫరా చేసేందుకు ఫ్లోరైడ్ బాధితులు సమస్య పరిష్కారానికి పుట్టం గండి దగ్గర పంప్ హౌస్ నిర్మించి కాల్వ తవ్వించారు. పైప్ లైన్ కోసం కాల్వ నిర్మాణం చేశారు. ఇపుడు మెయిన్ కాల్వ సిమెంట్ కాంక్రీట్ కోసం 23.5 కిలోమీటర్లు నుంచి 136. 150 ( మొత్తం 112.65 కిలోమీటర్లు ) వరకు ఈ నిధులు ఖర్చు చేయనున్నారు. ఈ పనులు త్వరగా పూర్తి చేసి ఎక్కువ ఆయకట్టు ను అభివృద్ధి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు.



# మేఘా ఇంజనీరింగ్ మరో అరుదైన ఘనత..



**ముంబై ఏప్రిల్, 30 (సూర్యసేన ప్రతినిధి):** మేఘా ఇంజనీరింగ్ సంస్థ మరో అరుదైన ఘనత సాధించింది. కర్ణాటక రాష్ట్రంలోని కైగా వద్ద 700 మెగావాట్స్ ఎలక్ట్రిక్ సామర్థ్యం కలిగిన రెండు అణు రియాక్టర్ యూనిట్ల నిర్మాణానికి సంబంధించి పర్చేజ్ ఆర్డర్ ను మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ అందుకుంది. ముంబైలో బుధవారం జరిగిన ఒక కార్యక్రమంలో న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీనియర్ అధికారుల నుండి పర్చేజ్ ఆర్డర్ ను ఎంఈఐఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) సి.హెచ్. సుబ్బయ్య అందుకున్నారు. కైగా యూనిట్లు 5, 6 అణు రియాక్టర్లను ఎన్పీసీఐఎల్ కోసం ఎంఈఐఎల్ నిర్మించనుంది. ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కనస్ట్రక్షన్ (ఈపీసీ) విధానంలో ఎంఈఐఎల్ ఈ అణు రియాక్టర్ల నిర్మాణాన్ని చేపట్టనుంది.

ఇప్పటి వరకు ఎన్పీసీఐఎల్ ఏకమొత్తంగా ఇచ్చిన అతిపెద్ద ఆర్డర్ ఇదే. బీహెచ్‌ఈఎల్, ఎల్ అండ్ టీ వంటి ఇతర ప్రముఖ బిడ్డర్లతో పోటీ పడి ఈ కాంట్రాక్టును ఎంఈఐఎల్ దక్కించుకోవడం విశేషం. ఈ ప్రతిష్టాత్మక ఈపీసీ కాంట్రాక్ట్ ఎంఈఐఎల్‌కు లభించడం, భారతదేశ ఇంధన మౌలిక సదుపాయాల అభివృద్ధికి కంపెనీ చేస్తున్న కృషిని తెలియజేస్తోంది. మొట్టమొదటిసారిగా ఈ టెండర్ ప్రక్రియలో క్వాలిటీ-కమ్-కాస్ట్-బెస్డ్ సెలెక్షన్ (క్యూసీబీఎస్) విధానాన్ని ఎన్పీసీఐఎల్ అవలంబించింది. టెండర్ కేటాయింపులో సాంకేతిక నైపుణ్యం, ఖర్చు సామర్థ్యం రెండింటినీ సమతుల్యంగా అంచనా వేసింది. పర్చేజ్ ఆర్డర్ ను అందుకున్న సందర్భంగా ఎంఈఐఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) సుబ్బయ్య మాట్లాడుతూ తమ సంస్థ అత్యుత్తమ సాంకేతిక సామర్థ్యానికి, పోటీ తత్వానికి ఈ కాంట్రాక్టు సాధించటం ఓ నిదర్శనం అన్నారు. కైగా అణు రియాక్టర్ల నిర్మాణ ప్రాజెక్ట్ దేశ ఇంధన భవిష్యత్తుకు కీలకమైన అణు ఇంధన రంగంలోకి తమ సంస్థ వ్యూహాత్మక ప్రవేశాన్ని సూచిస్తుందని, ఎంఈఐఎల్‌కు ఇంజినీరింగ్ నైపుణ్యం, ఆవిష్కరణల పట్ల ఉన్న నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుందని అన్నారు. తాము అత్యున్నత ప్రమాణాలు, భద్రత, విశ్వసనీయతకు కట్టుబడి ఉంటూనే, ప్రాజెక్ట్‌ను నిర్ణీత సమయంలో పూర్తి చేస్తామన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. దేశ, విదేశాలలో పెద్ద ఎత్తున ఈపీసీ ప్రాజెక్ట్‌లను విజయవంతంగా పూర్తి చేసిన బలమైన ట్రాక్ రికార్డ్, అణు శక్తి రంగంలో మన దేశ స్వావలంబనను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించడానికి ఎంఈఐఎల్ సిద్ధంగా ఉందని సుబ్బయ్య తెలిపారు.

# భారత వృద్ధి అంచనాలకు ప్రపంచ బ్యాంక్ కోత




**ముంబై ఏప్రిల్, 30 (సూర్యసేన ప్రతినిధి):** భారత వృద్ధి రేటు అంచనాలకు ప్రపంచ బ్యాంక్ కోత పెట్టింది. దేశంలో మూలధన వ్యయాల తగ్గుదలకు తోడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో బలహీనత, అమెరికా విధాన అనిశ్చితి నేపథ్యంలో భారత జిడిపి 0.4 శాతం తగ్గి 6.3 శాతానికి పరిమితం కావొచ్చని విశ్లేషించింది. ఇంతక్రితం ఈ అంచనా 6.7 శాతంగా ఉంది. భారత్‌లో ప్రయివేటు పెట్టుబడులు, ప్రభుత్వ మూలధన వ్యయాలు నెమ్మదించడం వల్ల గడిచిన 2024-25లోనూ వృద్ధి నిరాశపర్చిందని ప్రపంచ బ్యాంక్ తెలిపింది. ప్రభుత్వం తన లక్ష్యాలను చేరుకో లేదని వెల్లడించింది. గడిచిన 2024-25లో జిడిపి 6.5 శాతానికి మందగించనుందని విశ్లేషించింది.

## రజనీకాంత్ సినిమాలో బాలకృష్ణ..

# ఫ్యాన్స్‌కు పూనకాలే?



సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించిన 'జైలర్' సినిమా ఎంతటి సక్సెస్ సాధించిందో అందరికీ తెలిసిందే. ఈ సినిమాకు ఇప్పుడు సీక్వెల్ కూడా వస్తోంది. కొద్ది రోజుల క్రితమే ఈ సీక్వెల్‌కు సంబంధించి ప్రకటన చేస్తూ.. ఓ వీడియోని కూడా వదిలారు చిత్ర యూనిట్. అయితే ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించి కోలివుడ్ వర్గాల్లో ఓ టాక్ నడుస్తోంది. జైలర్ మొదటి భాగంలో మలయాళ స్టార్ హీరో మోహన్‌లాల్, కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్ ప్రత్యేక పాత్రల్లో కనిపించారు. ఆ పాత్రల నిడివి కొంతే అయినా.. ఫ్యాన్స్‌పై చాలా ప్రభావం చూపించింది. అయితే ఇప్పుడు జైలర్-2లో బాలకృష్ణ నటిస్తున్నారని టాక్ బలంగా వినిపిస్తోంది. చిత్ర బృందం బాలకృష్ణని ప్రత్యేక పాత్ర కోసం అడగగా.. ఆయన అందుకు ఒప్పుకున్నారని తెలుస్తోంది. ఇదే నిజమైతే.. ఫ్యాన్స్‌కి ఇక పూనకాలే అని సినీ వర్గాలు అంటున్నాయి. ఈ సినిమాకు నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ సంగీతం సమకూరుస్తున్నారు. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు.




## విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' ఫస్ట్ సాంగ్ ప్రోమో రిలీజ్

విజయ్ దేవరకొండ నటిస్తున్న క్రేజీ ప్రాజెక్టు 'కింగ్‌డమ్'. సితార ఎంటర్ టైన్మెంట్స్, శ్రీకర స్టూడియోస్, ఫార్చ్యున్ ఫోర్ సినిమాస్ సంస్థలు కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీకి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే విడుదలైన టీజర్.. మూవీపై భారీ అంచనాలను పెంచేసింది. ఇందులో విజయ్ సరికొత్త లుక్ లో కనిపించనున్నాడు.భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటిస్తోంది. తాజాగా ఈ సినిమాలోని ఫస్ట్ సాంగ్ ప్రోమోను మేకర్స్ విడుదల చేశారు. 'హృదయం లోపల' అంటూ సాగే ఈ సాంగ్ ఫుల్ లిరికల్ వీడియోను మే 2న విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ఈ మూవీకి తమిళ్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.


మంచి ఆరోగ్యం కోసం





ఇప్పుడు మీరు బరువు తగ్గండి, ఎలాగో నన్ను అడగండి!
personal wellness coach
palvai yamini
cell no: 8790444494

## 'చసింగిల్' టీజర్ కాంట్రవర్సీ... 'కన్నప్ప' టీమ్ కు శ్రీవిష్ణు క్షమాపణలు



టాలీవుడ్ టాలెంటెడ్ హీరో శ్రీవిష్ణు నటించిన తాజా చిత్రం 'చసింగిల్'. ఇటీవల ఈ మూవీ ట్రైలర్ ను మేకర్స్ విడుదల చేశారు. దీనికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. అయితే, ఇందులో బాలకృష్ణ డైలాగ్స్ తోపాటు 'కన్నప్ప'లోని 'శివయ్యా....' అనే డైలాగ్ ను కామెడీగా యాంగిల్ లో వాడటంపై విమర్శలు వచ్చాయి. ఈ క్రమంలో 'కన్నప్ప' టీమ్‌కు శ్రీవిష్ణు క్షమాపణలు చెప్పారు. కాగా, కామెడీ ఎంటర్ టైనర్ గా రూపొందుతున్న ఈ సినిమాలో కేతిక శర్మ, ఇవాన హీరోయిన్లుగా నటిస్తున్నారు. గీతా ఆర్ట్స్ బ్యానర్ పై బన్నీ వాసు నిర్మిస్తున్న ఈ సినిమా మే 9న థియేటర్లలో విడుదల కానుంది.

## ఐకాన్‌స్టార్‌కు జోడీగా...

# బాలీవుడ్ బ్యూటీ?



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన నెక్స్ ప్రాజెక్ట్‌ను తమిళ దర్శకుడు అట్లీతో చేయబోతున్నట్లు ఇటీవల అధికారికంగా ప్రకటించారు. ఇక ఈ సినిమాను భారీ బడ్జెట్ చిత్రంగా హెవీ వీఎఫ్ఎక్స్ వర్క్‌తో రూపొందించబోతున్నారు. ఈ సినిమా నెవర్ బిఫోర్ కథగా ప్రేక్షకుల ముందుకు రానుందని చిత్ర యూనిట్ చెబుతోంది. అయితే ఈ సినిమాలో హీరోయిన్‌గా 'సీతా రామం' ఫేమ్ మృణాల్ ఠాకూర్ ఎంపికైందట. ఇప్పటికే ఆమెకు ఈ సినిమా కోసం లుక్ టెస్ట్ కూడా చేసినట్లు చిత్ర వర్గాల టాక్. అల్లు అర్జున్‌తో మృణాల్ ఫ్రెష్ పెయిర్‌గా ప్రేక్షకులను మెప్పిస్తుందని మేకర్స్ భావిస్తున్నారట. ఇక ఈ సినిమాలో మరో హీరోయిన్‌గా జాన్వీ కపూర్ కూడా నటించబోతున్నట్లు తెలుస్తోంది. ఆమెతో పాటు మరో హీరోయిన్ కూడా ఈ సినిమాలో ఉండనుందట. ముగ్గురు హీరోయిన్లతో ఈ సినిమా క్రేజ్ నెక్స్ లెవెల్‌కు వెళ్తుందని చిత్ర యూనిట్ భావిస్తోంది. అంతేకాకుండా అల్లు అర్జున్ తొలిసారి తన కెరీర్‌లో డబుల్ రోల్ చేయబోతున్నాడని తెలుస్తోంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను సన్ పిక్చర్స్ వారు అత్యంత భారీ బడ్జెట్‌తో ప్రొడ్యూస్ చేస్తున్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **PALVAI JANAIAH,** PRINTED AT **R K ART PRINTERS,** H.NO. 1-9-277/23/B, VIDYANAGAR, NALLAKUNTA, HYDERABAD-500044, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 2-1-115/3/16/1, MAMILLAGADDA, SURYAPET-508213,NALGONDA DISTRICT, TELANGANA STATE. **EDITOR : PALVAI JANAIAH,**
**RNI. No: TELTEL/2023/85598,** CELL: 9951241048, EMAIL : srptsurya@gmail.com